

సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
శనివారం • 26 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 182 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలో జాతీయ జెండాను చేతపట్టి యువతీ యువకుల సుదీర్ఘ ర్యాలీ నిర్వహించారు.

అతకుల బొంతే..



కేంద్రంలో వచ్చేది హంగ్
ఘోషిస్తున్న సర్వేలు
లాటరీ ప్రధాని ఎవరో

(ప్రత్యేక ప్రతినిధి)

దేశంలో ఎన్నికల వాతావరణం వచ్చేసింది. ప్రజల తీర్పుకు గట్టిగా వంద రోజులు కూడా వ్యవధి లేదు. ఈ పరిస్థి తుల్లో తాజాగా వెలువడిన సర్వేలు కేంద్రంలోని మోడీ జాత కాన్ని తిరగగాసేశాయి. 2014 ఎన్నికలలో అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుని ఏకంగా బీజేపీకే పూర్తి మెజారిటీ దక్కించిన నరేంద్రమోడీ మ్యాజిక్ ఈసారి పనిచేసే అవకాశాలు లేవని సర్వేల సారాంశం. ముఖ్యంగా ఉత్తర భారతంలో బీజేపీ ప్రభ వెలసిపోతోందని కూడా స్పష్టంగా చెబుతున్నాయి. దేశానికి గుండెకాయ అనతగిన ఉత్తర ప్రదేశ్‌లో బీజేపీకి ఈసారి దారుణంగా ఫలితాలు వస్తాయని అంటున్నారు. అక్కడ కొత్తగా మైత్రి కుదుర్చుకున్న ఎస్‌పి, బీఎస్‌పి ప్రభావంతో బీజేపీకి సీట్లకు,ఓట్లకు గండి పడు తుందని తెలుస్తోంది. అదే విధంగా పశ్చిమ బెంగాల్‌లో మమతాబెనర్జీ జోరు బాగానే ఉంటుందంటున్నారు. ఇక, ఈ మధ్యనే గెలుచుకున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో కాంగ్రెస్ పుంజుకుంటుందని కూడా సర్వేలు తేటతెల్లం చేస్తున్నాయి. దీంతో, బీజేపీకి ఏకంగా ఎనభై సీట్లు కోత పడుతూంటే, ఎన్‌డిఎకు వంద వరకూ సీట్లు గతసారి కంటే తక్కువ పడతాయంటున్నారు. ఇక, అప్పట్లో కేవలం 44 సీట్లకే పరిమితమై ప్రతిపక్ష స్థానానికి కూడా అర్హత సాధించలేకపోయిన కాంగ్రెస్ ఈసారి డబుల్ ఫిగర్‌ను సాధిస్తుందని కూడా చెబుతున్నారు. ఆ పార్టీ సొంతంగా 90కి పైగా సీట్లు సాధిస్తే యూపీఎ కూటమి 160కి పైగా సీట్లు తెచ్చుకుంటుందని ఇండియాటుడే - కార్వీ ఇన్‌సైట్స్ 'మూడ్' ఆఫ్ ది నేషన్ సర్వేలో వెల్లడైంది. దీని ప్రకారం చూసుకుంటే ఏ పార్టీకి సొంతంగా మెజారిటీ రాదని స్పష్టంగా తేలి పోతోంది. మోడీ గాలి లేదు, అలాగే, మరే పార్టీకీ అనుకూలత అసలే లేదు, చాలాచోట్ల ప్రాంతీయ పార్టీలదే హవా కావడంతో కలగూరగంప పాలనకు ఈ దేశ ప్రజలు సిద్ధం కావాల్సిందేనా అన్న సంకేతాలను అయితే ఈ సర్వే స్పష్టంగా ఇచ్చినట్లుగా కనిపిస్తోంది. బీజేపీ వరకూ తీసుకుంటే గతసారి ఎన్‌డిఎకు 336 వరకూ సీట్లు వచ్చాయి. ఈసారి ఆ సంఖ్య వందకు పైగా తగ్గి 233కే పరిమితం అవుతోంది. అంటే మ్యాజిక్ ఫిగర్‌కు చాలా దూరంలో ఎన్‌డిఎ ఉంటుందన్నమాట. యూపీఎ ఇంకా దారుణంగా 160 సీట్లకే పరిమితమవు తోందని అంటున్నారు. ఈ విధంగా చూసుకుంటే బీజేపీకి పూర్తి మెజారిటీ రాకపోతే మోడీని ప్రధానిగా ఆ పార్టీ వారే ఒప్పుకోని పరిస్థితి. గత అయిదేళ్లుగా మోడీ తనదైన శైలిలో పాలన సాగించారు. ఓ విధంగా పార్టీ కంటే ఎక్కువగా ఆయన నిలిచి శాసించారు. మోడీకి ఉన్న క్రేజ్ కారణంగా ఆయన్ని బీజేపీ నిలువరించ లేకపోయింది. కానీ సరైన సమయం కోసం కాషాయదళం ఎదురుచూస్తోంది. బీజేపీకి కచ్చితమైన మెజారిటీ రాకపోతే మాత్రం కాషాయదళంలో ముసలం తప్పదు. మోడీ దిగిపోవాలన్న గొంతులన్నీ ఒక్కటి అవుతాయి. ఆ విధంగా మోడీ వంటి బలమైన నాయకుడు ఆ పార్టీకి దూరమైతే అక్కడ కూడా చాలామంది నేతలు మిగతా 2లో

డియర్ కామ్రేడ్
పవన్, వామపక్షాల రౌండ్‌టేబిల్ మీట్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వామపక్షాలతో జనసేన పొత్తుల చర్చలు విశాఖలో శుక్రవారం ప్రారం భమయ్యాయి. నగరంలోని రుషికొం డలోని సాయి ప్రియ రిసార్ట్సులో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో సీపీఐ, సీపీఎం జాతీయ నాయకులు సమావేశ మయ్యారు. సీట్ల సర్దుబాటు, ఇతర అంశాలపై సమావేశంలో చర్చ కొనసాగింది. ఇప్పటికే పవన్‌తో ఓసారి పొత్తులపై వామపక్షాల నేతలు చర్చించారు. తాజాగా మరోసారి జనసేన, వామపక్షాల పొత్తుల చర్చలు కొనసాగాయి. ముందుగా రౌండ్ టేబుల్ సమా వేశాన్ని నిర్వహించి, తర్వాత ప్రాథమికంగా ఎక్క డెక్కడ పోటీ చేయాలన్న అంశంపై ఈ సమా వేశంలో చర్చిం చిన్నట్లు సమాచారం. ఈ సమా వేశంలో ఏ ఏ స్థానాల్లో పోటీ చేయాలనే అంశంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఈ సమా వేశంలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి, సిపిఎం పొలిట్ బ్యూర్ సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి పి.మధు, మిగతా 2లో



ఈబీసీ కోటాకు నో స్టే

న్యూఢిల్లీ : ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల పేదలకు పది శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ కోటా బిల్లుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిల్‌లు దాఖలు అయ్యాయి. ఆ వాజ్యాలను మరో నాలుగు వారాల్లో విచారణ చేపట్టనున్నట్లు శుక్రవారం సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈబీసీ కోటా బిల్లుకు రాష్ట్రపతి కూడా ఆమోదం తెలిపారు. ఆ రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదలైంది. కానీ ఆ కోటాపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. నాలుగు



వారాల్లోగా వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. చీఫ్ జస్టిస్ రంజన్ గగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇవాళ ఈబీసీ కోటాకు వ్యతిరేకంగా దాఖలైన వాజ్యాలను పరిశీలించింది. ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరీక్షిస్తామని చీఫ్ జస్టిస్ అన్నారు. కేవలం ఆర్థిక వెనుకబాటు తనం ఆధారంగా రిజర్వేషన్ ఇవ్వలేమని, అది రాజ్యాంగ విరుద్ధమని పిల్‌లో ఫిర్యాదుదారులు వాదించారు.

అగ్రిగోల్డ్ కేసు..
మరికొన్ని ఆస్తుల గుర్తింపు

విజయవాడ: అగ్రిగోల్డ్ కేసులో మరికొన్ని ఆస్తులను సీఐడీ గుర్తించింది. అగ్రిగోల్డ్ సంస్థ ప్రతినిధుల బినామీ పేర్లతో ఉన్న రూ.26.53 కోట్లు విలువచేసే ఆస్తులను గుర్తించినట్లు సీఐడీ అధికారులు తెలిపారు. గుంటూరు, నెల్లూరు, విశాఖ, ప్రకాశం, అనంతపురంలో ఈ ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆస్తులను జప్తు చేయాలంటూ సీఐడీ అధికారులు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. ఇప్పటికే అగ్రిగోల్డ్‌కు సంబంధించి వేల కోట్లు ఆస్తులను సీఐడీ గుర్తించింది. ఆ సంస్థ డైరెక్టర్లందరినీ దాదాపు అరెస్ట్ చేసింది. హైకోర్టు ద్వారా బాధితులకు న్యాయం చేసేందుకు దర్యాప్తును ముమ్మరం చేసింది. ప్రభుత్వంతో కలిసి చర్యలు చేపడుతోంది. హాయ్‌ల్యాండ్ అగ్రిగోల్డ్‌దేనని గుర్తించిన సీఐడీ అధికారులు తాజాగా మరో రూ.26.53 కోట్లు ఆస్తులను గుర్తించారు.

జగదానందకారక


నగరంలోని కళాభారతిలో శుక్రవారం త్యాగరాజ ఆరాధనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి సంగీత కళాకారులు పాల్గొన్నారు. (న్యూస్‌లీడర్, విశాఖపట్నం)

రావయ్యా.. సిరిల్
గణతంత్ర వేడుకలకు చీఫ్ గెస్ట్‌గా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు

న్యూఢిల్లీ : న్యూఢిల్లీలో శనివారం జరిగే గణతంత్ర దినోత్సవ వేడు కలకు సర్వం సిద్ధమైంది. ఆర్మీ పరేడ్‌లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామ ఫోసా ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఆయన తన సతీమణితో కలిసి ఈరోజు ఢిల్లీ చేరుకున్నారు. ఈసందర్భంగా భారత్‌తో ఉన్న వ్యూహాత్మక భాగ స్వామ్యంపై దక్షిణాఫ్రికా అధ్యక్షుడు చర్చించనున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ ఒప్పందాలు, వీసా అంశాల గురించి కూడా మాట్లాడు కోనున్నారు. ఇవాళ రామఫోసాతో ప్రధాని మోదీ భేటీకానున్నారు. ఆర్మీ



పరేడ్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన రామఫోసాతో పాటు ఆ దేశానికి చెందిన 50 మంది ప్రతినిధులు భారత్ పర్యటనలో ఉన్నారు. 20 ఏళ్ల క్రితం రెండు దేశాల మధ్య కుదిరిన రెడ్‌ఫోర్ట్ డిక్లరేషన్ గురించి ఇరు దేశాల నేతలు పునర్ సమీక్షించనున్నారు. అధ్యక్షుడు రామఫోసా.. ఢిల్లీలో జరిగే ఓ కార్యక్రమంలో ప్రసంగం చేయనున్నారు. గాంధీ, మండేలా సంబంధాలను కొనసాగించాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

బంగారం దోపిడి 7లో





చైతన్య క్యాంపస్‌లో ఘోరం
- అనుమానాస్పద స్థితిలో ఇంటర్ విద్యార్థి మృతి
- గుట్టుచప్పుడు కాకుండా మృతదేహం తరలింపు

మధురవాడ న్యూస్‌లీడర్ : మధురవాడ నాల్గోవార్డు పరిధిలోని మారికవలస చైతన్య క్యాంపస్‌లో ఒక ఇంటర్ విద్యార్థి శుక్రవారం ఉదయం మృతి చెందాడు. విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడినట్టు చెబుతు న్నప్పటికీ, దీనిపై అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. విద్యార్థి మృత దేహాన్ని హడావిడీగా తరలించడం, ఈ వ్యవహారం బయటకు పొక్కనీయ కుండా చేసేందుకు ప్రయత్నాలు చేయడంతో మృతుడు తల్లి దండ్రులు, బంధువుల్లో మరింత ఆందోళన వ్యక్తమౌతోంది. వివరాల్లోకి వెళితే... నర్సీపట్నం సమీపంలోని భయపు రెడ్డి పాలెం గ్రామానికి చెందిన అయ్యప్ప హేమంత్ నాయుడు మారికవలస చైతన్య క్యాంపస్‌లో మొదటి సంవత్సరం సంవత్సరం చదువుతున్నాడు. క్యాంపస్‌లోని భగీరథ బ్లాకులో హేమంత్ మరో నలుగురు విద్యార్థులతో కలిసి ఒక గదిలో వున్నాడు. అయితే ఏం జరిగిందో ఏమోగాని శుక్రవారం ఉదయం క్యాంపస్ ఇన్ చార్జ్ విద్యార్థులను నిద్రలోంచి లేపేందుకు రాగా అయ్యప్ప హేమంత్ నాయుడు ఉరికి వేలాడుతూ కనిపించాడు. అయితే ఒక్కసారిగా ఇతర సిబ్బందిని పిలిచి మృతదేహాన్ని అక్కడి నుంచి మిగతా 2లో

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి 3లో

జగమే మాయ!



ఓట్లను తొలగిస్తున్నారు
జామిలో వైసీపీ ఆందోళన
చిన్నశ్రీను అరెస్ట్, పోలీస్ స్టేషన్‌లో హైడ్రామా


విజయనగరం : జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయ కర్త మజ్జిశ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో ఒక్కసారిగా జిల్లా వైసిపి శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. ఒక్కసారిగా మజ్జిశ్రీని వాసరావు(చిన్నశ్రీను) అరెస్టు వెనుక కారణాలేంటో తెలియక పోవడంతో కార్యకర్తల్లో, నాయకుల్లో ఈ విషయం చర్చనీయాంశమైంది.వివరాల్లోకి వెళితే.... గురువారం సాయంత్రం జిల్లాలో నెల్లిమర్ల నియోజకవర్గంలో ఓటరు సర్వే చేస్తున్న యువ కులతో వైసిపినేత చిన్నశ్రీనుకు మధ్య



జరిగిన వాగ్వివాదమే దీనికి కారణంగా భావి స్తున్నారు. దీనిపై వైసిపి నేతలు స్పందిస్తూ... సర్వే పేరుతో ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో టీడీపీ వ్యతిరేక ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగు తోందని, సెంటర్ ఫర్ మిగతా 2లో

డీఐజీగా పాలరాజు బాధ్యతల స్వీకరణ

విశాఖ(క్రైం), న్యూస్‌లీడర్ : విశాఖ రేంజ్ డీఐజీగా జి. పాల రాజు శుక్రవారం తన కార్యాల యంలో బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం పోలీస్ సూప రింటెండెంట్‌గా పనిచేస్తూ



పాలరాజు విశాఖకు పదోన్నతిపై డీఐజీగా వచ్చారు. ఈమేరకు ఇంతవరకు ఇక్కడ పనిచేసిన డీఐజీ శ్రీకాంత్ నుంచి లాంఛ నంగా బాధ్యతలు మిగతా 2లో

చైతన్య క్యాంపస్‌లో ఘోరం

(మొదటి పేజీ తరువాయి)

హుటాహుటీన కేజీహెచ్‌కు తరలించడం గమనార్హం. చికిత్స కోసం పంపామంటూ అక్కడ సిబ్బంది పేర్కొనడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది.సంఘటన జరిగిన కొంత సమయం తరువాత పోలీసులు రంగ ప్రవేశం చేసి క్యాంపస్‌కు చేరుకున్నప్పటికీ అప్పటికే మృతదేహాన్ని కేజీహెచ్‌కు అక్కడి సిబ్బంది తరలించేశారు.ఈమేరకు పీఎం పాలెం ఎస్ఐ హరికృష్ణ వివరాలు అడిగి సంఘటనా స్థలం నుండి స్టేషన్‌కు వెళ్లిపోయారు .జరిగిన సంఘటనపై ఎస్ఐ హరికృష్ణకు వివరణ అడిగితే మృతుడు తల్లిదండ్రులు తమకు ఫిర్యాదు ఇవ్వలేదని, క్యాంపస్ నుండి తమకు సమాచారం అందిందని పేర్కొన్నారు. ఏది ఏమైనా విద్యార్థి మృతిపై సర్వత్రా అనుమానాలు రేకెత్తుతున్నాయి. మృతుడు ఆత్మహత్య చేసుకున్నాడా ? లేదా ఎవరైనా హత్య చేసి అలా చిత్రీకరించారా ? అన్న అనుమానాలు ఏర్పడుతున్నాయి. అయితే తమ సంస్థ పేరు ప్రతిష్టలు భంగం వాటిల్లనీయకుండా క్యాంపస్ నిర్వాహకులు కూడా జాగ్రత్తలు తీసుకోవడంతో వాస్తవాలు వెలుగుచూడడం లేదన్న వాదన వినిపిస్తోంది.దీనిపై పోలీసులు లోతుగా దర్యాప్తు నిర్వహించి వాస్తవాలు బయటకు తీయాలని ప్రజా, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

ఓట్లను తొలగిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

సోషియో పొలిటికల్ అనాలసిస్(ఎస్‌పీఏ) అనే బెంగళూరుకు చెందిన సంస్థ పేరుతో సీఎం చంద్రబాబు నాయుడు ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లు తెలుస్తోందని ఆరో పించారు. సర్వే చేస్తున్న సభ్యుల ఎంపిక మొదలు.. వారికి ఇచ్చే ట్యాబ్‌లు సైతం ప్రభుత్వ పెద్దల నుంచే సరఫరా చేసినట్లు సమాచారంపై వైసిపి సర్వే చేస్తున్న వారిని నిలదీయటం జరిగింది. గత పుష్కరాల్లో ఉపయోగించిన ట్యాబ్‌లతోనే సర్వేలు చేస్తున్నరని భావించారు. 10 మంది సర్వే సభ్యులను ఓ టీడీపీ యూత్ లీడర్ పర్యవేక్షిస్తున్నారు. సర్వే చేస్తున్నవారికి రోజుకు రూ.వెయ్యితో పాటు భోజన, వసతి సౌకర్యం కల్పిస్తున్నారు. ఇక ఈ ట్యాబ్‌లన్నింటినీ అమరావతి మానిటరింగ్ సెంటర్‌తో అనుసంధానించారు. ఈ ట్యాబ్‌ల ద్వారా సమాచారం అందిన వెంటనే వ్యతిరేక ఓట్లను తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. సర్వే చేస్తున్న టీమ్‌ను స్వయంగా నారా లోకేష్ పర్యవేక్షిస్తున్నట్లు ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపించారు.

జరిగిందిదే...

విజయనగరం జిల్లాలో కొంతమంది యువకులు సర్వే పేరిట ప్రభుత్వ వ్యతిరేకుల వివరాలు నమోదు చేసుకోవడం కలకలం రేపింది. దీనిని గుర్తించిన వైఎస్సార్‌సీపీ నాయకులు సదరు యువకులను పోలీసులకు అప్పగించారు. ట్యాబ్స్‌లో ఓటర్ల లిస్ట్ పెట్టుకుని సర్వేలు చేయటం విరుద్ధమని, ఇలా చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పనితీరు, పథకాల మీద అభిప్రాయం కోరుతూ వస్తున్న ఫోన్ల ఆధారంగా ఈ సర్వేలు సాగుతున్నట్లు విపక్ష నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెప్పిన ట్యాబ్స్‌లో నమోదు చేసుకోవడంతో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలకు అనుమానం వచ్చింది. దాంతో వారిపై పోలీసులకు సమాచారం అందించారు. ఈ వ్యవహారంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళనకు సిద్ధమవుతుండటంతో పోలీసులు ముందస్తు అరెస్టులకు దిగారు. జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని జామి పోలీసు స్టేషన్ కు తరలించారు. నాయకుల అరెస్ట్‌తో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

అతుకుల బొంతే..

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని పదవికి పోటీ పడతారు. ఇక, కాంగ్రెస్ నుంచి రాహుల్ ఉండనే ఉన్నారు. ఈసారి దేశంలో ప్రాంతీయ పార్టీలదే హవా అంటూ చాలా ముందుగానే ప్రధాని సీటుకు కర్చీఫ్ వేసేసిన మాయావతి, మమతాబెనర్జీ సంగతి చెప్పనవసరంలేదు. ఫెడరల్ ఫ్రంట్‌తో కేసీఆర్ దూకుడు పెంచుతూంటే, వృద్ధ నేత శరద్‌పవార్ వంటి వారు తామూ రేసులో ఉన్నామని చెబుతున్నారు. ఈ నేపథ్యం నుంచి చూసుకున్నపుడు మళ్లీ 1996 నాటి పరిణామాలు కళ్లకు కడుతున్నాయి. నాడు కూడా ఎవరూ ఊహించని వారు ప్రధానులు అయ్యారు. అప్పట్లో కర్నాటకకు ముఖ్యమంత్రిగా ఉన్న దేవేగౌడ అనూహ్యంగా ప్రధాని కుర్చీ ఎక్కేశారు. ఆయన తరువాత అంతే చిత్రంగా ఐకె గుజ్రాల్ కూడా ఆ పదవిని అధిష్టించారు. చూడబోతే వచ్చే ఎన్నికల తరువాత కూడా జాక్‌పాట్ ప్రధాని ఎవరో గద్దెనెక్కే అవకాశాలు బాగానే కనిపిస్తున్నాయి. మరి ఎవరో ఆ అదృష్టవంతుడు చూడాలి. కానీ, తుమ్మితే ఊడే ముక్కుతో దేశ ప్రజలకు మాత్రం అతుకుల బొంత సర్కార్ ప్రాప్తించేఅవకాశాలే ఉంటాయి.

రెండు నెలల్లో రూ.10వేలు వేస్తాం

గుంటూరు: సమాజంలో మహిళలకు గౌరవం పెరగాలనే డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల సత్తా డ్వాక్రా మహిళలకే ఉందని ఆయన చెప్పారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నేలపాడులో నిర్వహించిన 'పసుపు-కుంకుమ' సభలో సీఎం మాట్లాడారు. నాలుగున్నరేళ్లలో పసుపు-కుంకుమ కింద రూ.21,116 కోట్లు అందజేశామని చెప్పారు. ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆడబిడ్డలు ఆధారపడకూడదని సీఎం అన్నారు. రాబోయే రెండు నెలల్లో ఒక్కో డ్వాక్రా మహిళ బ్యాంకు ఖాతాలో రూ.10వేలు చొప్పున జమ చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. మూడు విడతలుగా చెక్కుల రూపంలో వాటిని అందజేస్తామన్నారు. దీనికోసం మొత్తం రూ.9, 400 కోట్లు ఇస్తున్నామని.. వడ్డీమాఫీ కోసం రూ.11,118 కోట్లు చెల్లించామని చెప్పారు. సీఎం ప్రకటనతో సభలోని మహిళల్లో పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

డ్వాక్రా సంఘాలు నా మానస పుత్రిక



ప్రపంచంలో ఎక్కడైనా మహిళలకు రూ.20వేలు సాయం చేశారా అని చంద్రబాబు ప్రశ్నించారు. డ్వాక్రా సంఘాలు తన మానస పుత్రిక అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అందుకే ఎప్పటికీ తన మనసులో డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రత్యేకస్థానం ఉంటుందని.. వారికి స్మార్ట్‌ఫోన్ కూడా అందజేస్తామని సీఎం ప్రకటించారు. కోటి 40 లక్షల మందికి అందిస్తామని స్పష్టం చేశారు. స్మార్ట్‌ఫోన్‌తో అన్ని పనులను ఇంట్లో నుంచే చక్కబెట్టుకోవచ్చన్నారు. మహిళా సాధికారత దిశగా కృషి చేస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణలోనూ మహిళలకు ఒక్కపైసా కూడా ఇవ్వలేదన్నారు. డ్వాక్రా సంఘాలకు బీమా మిత్ర, కల్యాణమిత్ర, డిజిటల్ మిత్ర వంటి బాధ్యతలు అప్పగించామని.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంఘాలు అద్భుతంగా నిర్వహిస్తున్నాయని సీఎం కితాబిచ్చారు.

మహిళలకు హెల్త్ కార్డులు

ప్రతి మహిళా ఓ పారిశ్రామికవేత్తగా తయారు కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రకృతి సేద్యం పెరగాలని, ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. ప్రపంచానికి ప్రకృతి సేద్యం అనే బహుమానాన్ని మన రాష్ట్రమే ఇవ్వాలని చెప్పారు. 94 లక్షల మందికి రూ.10 వేలు ఇవ్వడం ద్వారా కుటుంబ ఆదాయం పెంచడమే తమ లక్ష్యమన్నారు. మహిళల ఆరోగ్యంపై త్వరలో హెల్త్ కార్డులు కూడా రూపొందిస్తామని వెల్లడించారు. డ్వాక్రా మహిళలు అండగా ఉంటే తననెవరూ ఏమీ చేయలేరని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు.

డియర్ కామ్రేడ్




(మొదటి పేజీ తరువాయి)

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, సీపీఐ జిల్లా నేత జెవి సత్యనారా యణమూర్తి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.నరసింగరావు, వై.వెంకటేశ్వరావు, వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన సమీకరణలు

ఇదిలా ఉండగా, ఏపీ రాజకీయాలలో నూతన సమీకరణలకు ఈ భేటీ నాంది పలికినట్లైంది. ఏపీలో అన్ని పార్టీలు విడివిడిగా పోటీకి దిగుతున్నాయి. మూడవ ప్రత్యామ్నాయంగా బరిలోకి వచ్చిన జనసేన, వామపక్షాలతో నూతన రాజకీయ శక్తిగా రేపు జరిగే ఏపీ ఎన్నికలలో పాలుపంచుకోవాలనుకుంటున్నారు. దీనికి సంబంధించి చాలాకాలంగా వామపక్షాలు, జనసేనల మధ్య సాన్నిహిత్యం పెరిగినా జాతీయ అగ్ర నాయకులతో పవన్ సమావేశం కావడం మాత్రం ఇదే ప్రథమం. దీంతో, ఈ సమావేశంపై అందరి కళ్లు పడ్డాయి. ఏపీలో వామపక్షాలు బలమున్న చోట కలుపుకుని దాదాపుగా ముప్పయి వరకూ అసెంబ్లీ సీట్లకు పోటీ చేయాలనుకుంటున్నాయి. జనసేనకు వామపక్షాల క్యాడర్ బలం పెద్ద ప్లస్ పాయింట్ కానుంది. అదే సమయంలో పవన్ గ్లామర్ కమ్యూనిస్టు పార్టీలకు అండ కానుంది. ఓ విధంగా ఈ కూటమి ఏపీలో అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసీపీలకు సవాల్‌గా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు.









కొడనాడ్' కేసులో పళనిస్వామికి ఊరట

చెన్నై: కొడనాడ్ ఎస్టేట్ హత్య కేసులో తమిళనాడు ముఖ్యమంత్రి పళని స్వామికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఎస్టేట్ హత్య కేసులో సీబీఐ దర్యాప్తు చేపట్టాలని సామాజిక కార్యకర్త కేఆర్ రామస్వామి వేసిన పిటిషన్‌ను సుప్రీం శుక్రవారం తోసిపుచ్చింది. 2017లో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన ఎస్టేట్‌లో ఆమె గార్డ్ ఓమ్ బహదూర్(40) అనుమానాస్పద స్థితిలో హత్యకు గురయ్యాడు. ఈ హత్యతో సీఎం పళనిస్వామికి సంబంధాలున్నట్లు ఓ మ్యాగజైన్ మాజీ ఎడిటర్ విడుదల చేసిన వీడియో క్లిప్ ఆధారంగా ట్రాఫిక్ రామస్వామి(కేఈ రామస్వామి) సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు.

కొందరు దుండగులు గార్డ్‌ను హత్య చేసి, విలువైన పత్రాలు, వస్తువులను దోచుకుపోయారని పోలీసులు వెల్లడించారు. గార్డ్ మరణాంతరం, కొద్ది రోజులకే జయ వద్ద డ్రైవర్‌గా పనిచేసిన వ్యక్తి కూడా సేలం వద్ద హత్యకు గురయ్యాడు. అతడు గార్డ్ హత్యలో కేసులో అనుమానితుడని, పోలీసులు అతడిని విచారించారించినట్లు సమాచారం. తన మీద వస్తున్న ఆరోపణలను పళనిస్వామి తోసిపుచ్చాడు.

యువత నైపుణ్యం పెంపొందించుకోవాలి

ఎంపీ హరిబాబు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: యువత అన్ని రంగాల్లో నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఎంపీ కంభంపాటి హరిబాబు తెలిపారు. శుక్రవారం కేంద్రప్రభుత్వ నిదులతో నిర్మించిన నేహ్రూయువకేంద్రం నూతనభవన ప్రారంభం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.25లక్షలు, కేంద్రప్రభుత్వం నేహ్రూయువకేంద్రం ద్వారా రూ.20లక్షలు నిదులు మంజూరుచేసి నిర్మాణం చేపట్టామని తెలిపారు. యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నిర్వహించే శిక్షణాతరగతులకు ఈభవనాన్ని ఉచితంగా ఇవ్వాలని సూచించారు. యువతలో దాగివున్న నైపుణ్యాన్ని గ్రామీణ, పట్టణ తేడాలేకుండా అందరూ వృద్ది చెందాలన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆశయాలకనుగుణంగా యువత ఎదగాలని పిలుపునిచ్చారు. భారతదేశం పున:నిర్మాణంలో యువత బాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో అఖిలబారత నెహ్రూయువకేంద్రం ఉపాధ్యక్షుడు విష్ణువర్ధనరెడ్డి,ఎంఎల్‌సీ పీవీఎన్ మాదవ్,నెహ్రూయువకేంద్రం జిల్లాయువజన సమన్వయకర్త చందన, జాతీయఅవార్డుగ్రహీత ఆర్ రవికుమార్, ఈఈ మదుసూదన్ పాల్గొన్నారు.

డీఐజీగా పాలరాజు బాధ్యతల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించారు. 2006లో ఐపీఎస్‌కు ఎంపికైన పాలరాజు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ హోదాల్లో పనిచేశారు. గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండెంట్‌గా విధులు నిర్వర్తించారు. నిర్మల్ ఎస్‌డీపీవోగా, కొత్తగూడెం ఓఎస్‌డీగా, విజిలెన్స్ ఎస్పీగా పనిచేశారు. ఈస్ట్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్‌గా, వరంగల్ ఎస్పీగా, సీసీఎస్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా, టెక్నికల్ సర్వీసెస్ ఎస్పీగా, విజయవాడ సిటీ డీసీపీగా, విజయనగరం జిల్లా ఎస్పీగా సమర్ధవంతమైన విధులు నిర్వర్తించి గుర్తింపు తెచ్చుకున్నారు. డీఐజీగా ఆయన బాధ్యతలు స్వీకరించడంతో పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

NOTICE

(Issued U/s 51 (b) of APSCS Rules, 1964)

It is informed that, all the members of the Visakhapatnam Co-Operative Government Employees Co-Operative House Building Socity Ltd., No. 1429, Visakhapatnam, the Deputy Registrar /Divisional Co-Operative Officer, Visakhapatnam has issued orer vide Proceedings Rc.No.308/2013-C, Dated : 15.06.2018 for winding up affairs of the society and appointed me as Liquidator.

Therefore all the members are requested to submit their Claims against the Society if any before the Liquidator within Sixty days from the date of issue of the Notice. Otherwise Claims will not be considered after expiry of Sixty days.

CH. MARIDIYYA
Senior Inspector/Liquidator, O/o The Divisional Co-Operative Officer, D.No. 47-10-7/3, Sahakara Bhavan, IInd Floor, Near Diamond park, Dwarakanagar, Visakhapatnam-530016.

26 నుంచి ఉరుసు ఉత్సవాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: అక్కయ్యపాలెం జాతీయ రహదారి తాజ్‌బాగ్ దర్గాలోని హజరాత్ బాబా పహర్‌వాలే అవులియ 37వ ఉరుసు వేడుకలు ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ తెలిపింది. నాలుగు రోజుల పాటు ఈ ఉరుసు ఉత్సవాలు జరుగుతాయని వారు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 26వ తేదీ శనివారం రాత్రి 11 గటలకు గుసుల్, 27 ఆదివారం ఉదయం 11 గంటలకు ఖురాన్ ఖనా సాయంత్రం 7 గంటలకు ఫాతెహ తదితర ఉత్సవాలు జరుగుతాయన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ - ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పని సరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం 9వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్బంగా జిల్లా స్థాయి వేడుకలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఉదయం జి.వి.ఎం.సి గాంధీ విగ్రహం వద్ద ఓటర్ల దినోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఉడాచిల్డ్రన్ ఎరినాలో నిర్వహించిన కార్య క్రమం లో జ్యోతి ప్రజ్వలన గావించి, అనంతరం భారత ఎన్నికల ప్రధానాధికారి సునీల్ అరోర సందేశాన్ని వినిపించారు.



జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న వారితో జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం మాట్లాడుతూ సంబంధం లేకుండా ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ప్రజ్వామ్యంలో అంతర్భాంగా ఉందన్నారు. జనవరి 2019 నాటికి 18సంవత్సరాలు



నమోదవుతున్నదని ఇది ప్రజా స్వామ్యానికి మాయని మచ్చ అన్నారు. కాబట్టి యువత భాద్యత గురె రిగి ఓటు హక్కును వినియోగించుకొని పరిపక్వ ప్రజా స్వామ్యాన్ని తీసుకు రావాలన్నారు. ఎ వి ఎం ఆర్ డి ఎ కమిషనర్ బసంత్ కుమార్ మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో తమ పేరును సరిచూసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య విలువలను పిల్లలకు చిన్నప్పటి నుండే తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు నేర్పాలన్నారు. పెద్ద ప్రజాస్వామ్యం అయినప్పటికి మానవ అభివ ృద్ధి సూచికలో వెనుకబడి ఉన్నామన్నారు. సమ ర్ధులైన నాయకులను ఎంచుకుంటే అభివ ృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళతామన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానన్నారు. ఈ సంవత్సరం(నో ఓటర్ టు బి లెఫ్ట్ బిహైండ్) ఓటు వేసే వయస్సు ఉండి ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలన్న నినాదంతో ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు వినియోగం పై ప్రజలలో చైతన్యం తీసుకు రావడం, అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మన భారత దేశంలోనే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి కులమతాలు, వర్గ విబేదాలతో నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేయించుకొని ఎన్నికలలో ఓటు హక్కును వేయడం ప్రాధమిక భాధ్యత అన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా చక్కని పరిపాలన కొరకు సమర్ధవంతులైన నాయకులను ఎంపిక చేసుకోవాలన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై చక్కని పరిపాలనను దేశానికి అందించాలన్నారు. ఆంధ్రాయూనివర్సిటీ విసి ఆచార్య నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఉన్న దేశం మనదేనన్నారు. సాధారణ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో అధిక శాతం, పట్టణ ప్రాంతాలలో తక్కువ ఓట్ల శాతం

జాతీయ ఓటర్ల దినోత్సవం లో భాగంగా పలు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు ఓటు హక్కు వినియోగం పై సాంస్క ృతిక ప్రదర్శనలను ప్రద ర్శించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయో ధులను, వెటరన్ ఓటర్లను సన్మానించారు.

ఓటు హక్కు వినియోగంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్త ృత్వ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి జి.స ృజన, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఎన్ సి సి , ఎన్ ఎస్ ఎస్, పలు కళాశాలల విద్యార్ధని, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశభక్తితో జాతిఐక్యతను తెలపాలి

మానవవనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు





విశాఖపట్నం,న్యూస్‌లీడర్: విద్యార్థిదశ నుంచే అందరూ దేశభక్తి కలిగివుండాలని తదనుగుణంగా విద్యార్థులను ఉపా ద్యాయులు తీర్చిదిద్దాలని మానవవనరులశాఖా మంత్రి గంటా శ్రీనివాసరరావు తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్, హాసినీ ఎస్టేట్స్ , విశాఖ ఆటో ఫైనాన్స్ సంయు క్తంగా శుక్రవారం 'జెండా ఊంచా రహే హమా రా' కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లా డుతూ దేశభక్తి తోనే అందరూ జాతిఐక్యతను ప్రపంచదే శాలకు తెల పాలన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వ హించి యువతకు ఆదర్శంగా నిలవడం అభినందనీయ మన్నారు. ఇరవైఐదువేలమీటర్ల త్రివర్ణ పతాకన్ని 10000 మంది విద్యార్థు లతో జీవియంసీ సెంట్రల్ పార్క్ గాంధీ విగ్రహం వద్ద నుండి పార్క్ చుట్టూ ఫ్లాగ్ ర్యాలీ నిర్వహిం చారు. హాసినీ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.విప ర్మరాజు మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి పెంపొం దించడానికి స్టూడెంట్స్ యునైటెడ్ నెట్‌వర్క్ కృషి అభినందనీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ కింజరపు ప్రభాకర్, ,బసవకృష్ణ మూర్తి,ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షులు డా.సుంకరి రమణ మూర్తి, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్‌వర్క్ కార్యవర్గ సభ్యులు గనిపె సునీల్ కుమార్, లండా అఖిల్ కుమార్, ఏలూరి నాగదీప్, కర్రి నరేష్, ఇషాక్ మొహమ్మద్,వినయ్, క్లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

24వ వార్డులో కమిషనర్ పర్యటన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జీవీఎంసీ 24 వ వార్డులోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం కమిషనర్ హరినారాయణన్ క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ కాలువలు, రహదారులు, పారిశుధ్య పరిస్థితిని పరిశీలించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఏమైనా సమస్యల వుంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. స్వచ్ఛసర్వేక్షణ్‌కు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం వార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి, సిబ్బందికి కమిషనర్ పలు సూచనలు చేశారు.

ఈబీసీ రిజర్వేషన్‌ను స్వాగతిస్తున్నాం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కేంద్రప్రభు త్వం ఈబీసీకు 10% రిజర్వేషన్ ప్రకటించడం పై సామాన్య ప్రజాపార్టీ హర్షంవ్యక్తం చేస్తోందని సామాన్య ప్రజాపారీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా శనివా రం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ 70 ఏళ్ల నుంచి పోరాడుతున్న బీసీలకు అన్యాయం చేస్తూ 52% రిజర్వేషన్ కల్పించకుండా రాష్ట్రప్ర భుత్వం, కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తున్నా యని ఆరోపించారు. ఈ సమావేశంలో అధికార ప్రతినిధి తురగ గోపాలకృష్ణ, ఐటీ కన్వీనర్ ఎం వెంకటరమణ, ఎస్‌పీపీ ఉత్తారాంధ్రా జిల్లాల టియుసి కన్వీనర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు..

కెజిహెచ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్టు సామాన్య ప్రజాపార్టీ ఉత్తరాంధ్రా జిల్లాల కన్వీనర్ డి. వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల హక్కులకోసం, జీతాల పెంపుదల, సమస్యల పరిష్కారం కోసం సామాన్య ప్రజాపార్టీ టియుసి పోరాటంచేస్తున్న యాజమాన్యంగానీ, రాష్ట్రప్రభు త్వం గానీ స్పందించడం లేదన్నారు. ఈ సమావేశంలో ఎస్పీపీటియుసి లీడర్ ,ప్రధాన కార్యదర్శి కోన రత్నమాల, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మదర్ థెరీసా మాకు ఆదర్శం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ప్రపంచ మానవాళికి ఆదర్శమూర్తిగా పిలవబడే కరుణామయి మదర్ తెరిసా తనకు ఆదర్శం అని పెదవాల్తేర్ లోని ఈ ఎన్ టి ఆసుపత్రి రెండవ గ్రేడ్ నర్సుల సూపరిం టెండెంట్ గా పదోన్నతి పొందిన సర్కిల్ ఖనిజ ఫాతిమా పేర్కొన్నారు. శుక్రవారం ఆస్పత్రిలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తన కుటుంబ సభ్యులందరూ సేవాభావాన్ని తనకు చిన్ననాటి నుంచి అలవాటు చేశారన్నారు. తదనుగుణంగా తాను ఈ నర్సింగ్ వృత్తిని ఎంచుకున్నట్లు పేర్కొన్నారు. రోగుల పట్ల ప్రేమగా ఆప్యాయతతో మసలుకోవడం తను మెచ్చిన సిద్ధాంతం అని తెలిపారు. తన చిన్నతనం విద్యాభ్యాసమంతా వివిధ గవర్నమెంట్ పాఠశాలల్లో పూర్తి చేశామన్నారు. తన కుమారులు బి.వేణుగోపాలరెడ్డి, బి. కనక రెడ్డి ప్రస్తుతం ఉన్నత స్థితిలో దేవుని దయవల్ల స్థిరపడ్డారని సేవా మార్గం ద్వారా అందరి మన్ననలు అందుకోవటమే దేవుడు తన కుటుంబానికి మేలు చేశారన్నారు. పదోన్నతి పొందిన ఫాతిమాను తోటి నర్సింగ్ విభాగం నాయకులు వరలక్ష్మి, పద్మావతి దేవి, పార్వతి, ప్రశాంతి మనోరంజని, సుభాషిని, విజయ కుమారి, లక్ష్మీకుమారి ,భాగ్య లక్ష్మి పుష్పగుచ్చాలతో ఘనంగా అభినందించారు.


ఆదివారం ఛలోఢిల్లీ

- **విభజన హామీల అమలుకోసం జనఘోషరైలు యాత్ర**
- **హక్కులు సాదించేవరకూ పోరాడతాం**
- **ఉత్తరాంధ్రా చర్చావేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ**



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: నవ్యాంధ్రాకు ప్రత్యేకహొదా, ఉత్తరాంధ్రాకు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖరైల్వేజోన్ తదితర విభజన హామీలు నెరవేర్చేవరకూ కేంద్రపై పోరాడుతూనే వుంటామని, తమగొంతు డిల్లీకి వినిపంచేలా ఉద్యమిస్తామని ఉత్తరాంధ్రా చర్చావేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ తెలిపారు. శుక్రవారం వీజెఎఫ్‌లో విభజన హామీలు తీర్చకుండా కేంద్రం చేసిన మోసాలను వివరిస్తూ మీడియాసమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతప్రభుత్వం చివరి బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటవతేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టబోతున్నారని అంతకంటే మందే మన ఆంధ్రప్రదేశ్ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్ళేందుకు జనఘోషరైలు యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27న ఏపీఎక్స్‌ప్రెస్‌లో ఉత్తరాంధ్ర ప్రతినిదిబృందంతో వెళ్ళి అయిదురోజులపాట కేంద్రమంత్రులు, విపక్షనాయకులు, ఆంధ్రాఎంపీలను కలిసి వినతివత్రాలిస్తావమన్నారు. ప్రతిఒక్కరరా నల్లదుస్తులు దరించి నిరసన తెలుపుతామన్నారు. రాష్ట్ర విభజన జరిగి అయిదు సంవత్సరాలవుతున్నా విభజనహామీలు నెరవేర్చక పోవడంతో చివరిప్ర యత్నంగా ఈయాత్ర చేపట్టామన్నారు. ఇప్ప టికే అన్ని పార్టీలనేతలను కలిసి సమన్వ యపరిచామన్నా రు. కేంద్రం మనపై చిన్నచూపు చూడటానికి మన ఐక్యత లోపమేనన్నారు. సిఎస్ఎస్‌లో కేంద్రని దుల వాటా90శాతానికి బదులుగా రూ.16447 కోట్లు మన రాష్ట్రానికి కేంద్రం చెల్లించాల్సివుందన్నారు. ఇప్పటికి అరకొర నిదులే మంజూరయ్యాయన్నారు. కడపస్టీల్‌ప్లాంట్, దుగ్గిరాజుపట్నం,రామయ్య పట్నం పోర్టుల నిర్మాణం, అమరావతి రాజదానికి నిదులు కేటాయింపు, పోలవరం ప్రోజెక్టుకు జాతీయహొదా కల్పించి నిదులు ఇవ్వకపోవడం, లోటుబడ్జెట్‌నిదులు ఇవ్వకపోగా గతసంవత్సరం ఇచ్చిన రూ.350 కోట్లు వెనక్కి తీసుకెళ్ళిపోవడం, కాకినాడకు రావల్సిన పెట్రోకెమికల్ కాంప్లెక్స్ మహరాష్ట్ర, గుజరాత్‌లకు తరలించేయడం, పారిశ్రామిక రంగాలకు పన్నురాయితీలు ఇవ్వకపోవడం వంటి అనేక అంశాలలో కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేస్తుందని వివరించారు. ఈకార్యక్రమంలో లోక్‌సత్తా రాష్ట్ర అద్యక్షుడు బీశెట్టి బాబ్జీ,జనప్రియ వేణు, చీడికాడ జెడ్‌పీటీసీ సత్యవతి, పివిజె కుమార్,అంగ అప్పలరాజు, చలసాని గాంధీ పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు అండగా వుంటాం



వైసీపీ నేతలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: అగ్రిగోల్డ్ బాధితుల పోరా టానికి వైఎస్ఆర్‌సీపీ అండగా నిలుస్తుందని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. వైసీపీ విశాఖ నగర పార్టీ కార్యాలయంలో శుక్రవారం తూర్పు నియోజకవర్గం అగ్రి గోల్డ్ బాధితుల బాసట కమిటి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు తైనాల విజయకుమార్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ అదనపు కార్యదర్శి ,విశాఖ తూర్పు నియోజకవర్గం అగ్రిగోల్డ్ బాధితల బాసట కమిటి అధ్యక్షులు మొల్లి అప్పారావు , రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి పేర్ల విజయ చంద్ర , అనుబంధ కమిటి అధ్యక్షులు రామన్న పాత్రుడు , బోని శివ రామకృష్ణ , నియోజకవర్గం అనుబంధ ఇన్‌ఛార్జ్ బి సునీల్ , కృప జ్యోతి , నారాయణ రావు , వార్డు పార్టీ అధ్యక్షులు గిరిబాబు ,గణేష్ రెడ్డి , కనకరాజు తదితరులు పాల్గొన్నారు. ఈమేరకు సమావేశంలో అగ్రిగోల్డ్ బాధితులకు వైసీపీ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని, సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాన్ని కొనసాగించాలని నిర్ణయించారు. సమావేశంలో పలువురునాయకులు, అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జీవీఎంసీ 35 వార్డు ధర్మానగర్ శివాలయం వద్ద నిర్మించిన సీసీరోడ్డు కాలవ నిర్మాణాలను ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకు మార్‌రాజు ప్రారంభించారు. 17లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మంచిన రోడ్డును అధికారికంగా ప్రారంభించారు. ఈ రహదారికి విష్ణుకు మార్ రాజు రహదారిగా నామకరణం చేసిన శిలాఫలకాలను ఆవి ష్కరించారు. రైల్వే అధికార ప్రాంగణంలో ఉన్న ఈ రహదారి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళడంతో నిర్మాణం త్వరితగతిన చేపట్టిన ఎమ్మెల్యేను స్ధానికులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొప్పల బద్రి, జామి శ్రీనివాసరావు, రమేష్, సురేష్, పోతురాజు, వెంకట్రావు, స్ధానికులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ రాజకీయాలను బలపర్చాలి

గాజువాక, న్యూస్‌లీడర్: నూతన రాజకీయ ప్రత్యామ్నాయ శక్తులను బలపర్చాలని సిపిఐ నాయ కుడు ఎజె స్టాలిన్ పిలుపునిచ్చారు. శుక్రవారం గాజు వాకలోని ఒక హొటల్లో ఆయన నూతన రాజకీయ ప్రత్యామ్నాయ శక్తులు పుస్తకాన్ని ఇతర నాయకులతో కలిసి ఆవిష్కరించారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న స్టాలిన్ తదితరులు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధికి గండికొట్టి ప్రజల్ని ఇబ్బందులపాల్జేశారని విమర్శిం చారు. ప్రజా సంక్షేమం కోసం కృషిచేసే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులను బలపర్చాల్సిన సమయం సమీపిం చిందన్నా రు. వెనుక బడిన ప్రాంతాలకు ప్యాకేజీలు ఇస్తామని ఎన్నికల్లో చెప్పి ప్రజల్ని మోసం చేశారన్నారు. మహిళలు, ఆదివాసీలపై అత్యాచారాలు పెరిగాయన్నా రు. రైతులకు గిట్టుబాటు ధర దొరక్క ఆత్మహత్యలకు దిగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బి వెంకట్రావు, ఎల్లేటి శ్రీనివాసరావు, శాంబమూర్తి, పోలారావు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికా రక్షణ దినోత్సవం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలప్రాంగణంలో మహిళా సాధికారతా విభాగం, జిల్లా మహిళాభివృద్ధి, శిశుసంక్షేమసంస్ధ, వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా రక్షణదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శోభారాణి అధ్యక్షత వహించారు. డిఎల్ఎస్ఎ సెక్రెటరీ దామోదర రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ వై సునంద, డిడబ్ల్యు & సిడిఎ, వరల్డ్ విజన్‌సమన్వయకర్త ప్రవీణ్‌కుమార్, చైల్డ్ లైన్ సమన్వయకర్త డేవిడ్‌రాజు, డిసిపిఓ ఎ సత్యనారా యణ, మహిళా సాధికారత విభాగాధిపతి పి మంగమ్మ విశిష్ఠ అతిధులుగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ బాలికల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతన్నారు. సునంద మాట్లాడు తూ బాలికలకు అవసరమైన పోషకాహారం గురించి సంస్ధ నిర్వహించే కార్యక్రమాల గురించి తెలియ జేసారు. దీనిలో భాగంగా విద్యార్థినిలకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్ధినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అతీగతీ లేని లోక్‌పాల్

అవినీతి నిర్మూలనపై ప్రధాని మోడీ మాటలు ఉత్తుత్తి గాండ్రింపు లేనని తేలిపోయింది. గత ఎన్నికల్లో తనకు అధికారం కల్పిస్తే లోక్‌పాల్ (పౌర విచారణాధికారి) వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేస్తానన్నారు మోడీ. మళ్లీ ఎన్నికలొస్తున్నా ఇప్పటివరకు అతీగతీ లేదు. దీనిపై సుప్రీం కోర్టు జోక్యం చేసుకుంటే తప్ప కేంద్రప్రభుత్వం కండ్లు తెరవని దుస్థితి. ఇకనైనా లోక్‌పాల్ వ్యవస్థ ఏర్పాటుకు ఫిబ్రవరి ఆఖరులోగా సెలక్షన్ కమిటీకి పేర్ల జాబితా సమర్పించాలని గతవారం మోడీ సర్కార్‌కు సుప్రీంకోర్టు ఫైనల్ వార్నింగ్ ఇవ్వడం జరుగుతున్న జాప్యానికి నిదర్శనం. లోక్‌పాల్ అధ్యక్ష, సభ్యుల పదవులకు వడపోసిన పేర్ల జాబితా ఎంపికల సంఘానికి సమర్పించాలని సెర్చ్ కమిటీని ఆదేశించింది. గతేడాది ఫిబ్రవరి నుంచీ లోక్‌పాల్ గురించి న్యాయస్థానం అడుగుతున్నా కేంద్రం పట్టించుకుంటే కదా! సెర్చ్ కమిటీ కూడా జోక్యం చేసుకోవాల్సి రావడం విచారకరం. అవినీతి నిర్మూలనలో మోడీ సర్కార్‌కు ఎంత నిబద్ధత ఉందో ఇంతకంటే ఉదాహరణ అక్కర్లేదు! తన పాలనలో కోట్ల రూపాయల సొమ్మును దగ్గరుండి అవినీతిపరులకు పంచేసి మళ్లీ అధికారమిస్తే దేశాన్ని అభివృద్ధిపథాన పరుగెత్తిస్తానని కాకమ్మ కబుర్లు చెప్పడం ఎవరిని నమ్మించడానికి? రాఫెల్ వంటి కుంభకోణాలు బయటపడతాయన్న భయంతోనే లోక్‌పాల్ నియామకానికి చొరవ చూపలేదన్నది జగమెరిగిన సత్యం. ఇప్పుడే కాదు.. గుజరాత్ సీఎంగా ఉన్నకాలంలోనూ కోర్టు ఆగ్రహిస్తే తప్ప లోకాయుక్త ఏర్పాటుకు మోడీ నడుం బిగించలేదు.లోక్‌పాల్ కోసం వామపక్షాలు, అన్నాహజారే, కేజ్రీవాల్, తదితర మేధావులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. 40 ఏండ్ల పోరాట ఫలితంగా 2011 డిసెంబర్ 27న లోక్‌పాల్ బిల్లు లోక్‌సభ ఆమోదం పొందింది. 2013 డిసెంబర్ 17న రాజ్యసభ ఆమోదం పొందింది. రాష్ట్రపతి ఆమోదముద్రతో 2014 జనవరి ఒకటో తేదీన లోక్‌పాల్, లోకాయుక్త చట్టంగా ఏర్పడినా అమలులోకి రాలేదు. ప్రధాని సహా దేశంలోని అత్యున్నత స్థానాలలో గలవారిపై అవినీతి ఆరోపణలను దర్యాప్తు చేయడానికి ఉద్దేశించిన లోక్‌పాల్ వ్యవస్థకు ఇంతవరకు నియామకాలు జరగకపోవడం పాలకుల అవకాశవాదాన్నే ఎత్తి చూపుతున్నది. దేశభద్రతకు సంబంధించిన ఇంతటి ముఖ్యమైన పనికి సమయం లేదనుకోవాలా? సీబీఐ, ఆర్‌బీఐ వంటి స్వతంత్ర సంస్థలను పనిచేయనీయ కుండా అడ్డుకుంటున్న కాషాయ ప్రభుత్వానికి లోక్‌పాల్‌ను నియమిస్తే తన పప్పులుడక వనే వెనుకడుగు వేసిందనుకోవాలా? గతం కంటే అనేక కుంభకోణాల్లో కూరుకున్న కాషాయ ప్రభుత్వానికి ఆ ధ్యాస ఉంటుందనుకోవడం అత్యాశే!తాను అవినీతికి పాల్పడనని అలాగే ఎవరు పాల్పడినా సహించననీ 2014 ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన మోడీ ఆ తర్వాత అందుకోసం ఆయన చేసిందేమీ లేకపోగా అందుకు భిన్నంగా అవినీతి పరులకు కొమ్ముగాయటం అందరం చూసాం. అంతేకాదు, ఈ కాలంలో లోక్‌పాల్ కోసం కృషి చేయకుండా అవినీతికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలను, ఉన్న చట్టాలను నీరుగార్చడంలో మాత్రం ముందున్నారు. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానమైన నీకిది..నాకది (క్విడ్‌ప్రోకో) వికత విన్యాస ప్రదర్శనలో గత పాలకులను ప్రస్తుత ప్రభుత్వం మించిపోయింది. అవినీతికి వ్యతిరేకంగా ఉన్న మూడు కీలక బిల్లుల స్వరూపాన్ని మార్చడా నికి ఏ మాత్రం సంశయించని ప్రభుత్వం ప్రజాధనం పరులపాలు గాకుం డా ఉండేందుకు రక్షణగా నిలిచే లోక్‌పాల్ వ్యవస్థను మాత్రం ఇంతకాలం ఏర్పాటు చేయలేదు.

మన రాజ్యాంగం...భగవద్గీత

ఈ దేశంలో ఘనత వహించిన రాజ్యాంగం ఉంది. ఎందరో ఉద్దండులు ప్రముఖులు, న్యాయ కోవిదులు, తత్వ వేత్తలు, రాజనీతిపరులు అంతా కలసి కొన్నేళ్ళ పాటు శ్రమించి ఈ దేశ కాల మాన పరిస్థితులను పూర్తిగా అధ్యయనం చేసిన మీదట అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించారు. ఈ దేశ రాజ్యాంగం చదివితే చాలు భగవద్గీతను చదివినట్లు ఉంటుంది. గొప్ప సమాజం ఎలా ఉండాలో చాటి చెబుతుంది. ఉత్తమమైన పౌరుడు ఎలా ఉండాలో రాజ్యాంగం తెలియచేస్తుంది. ఈ రోజు దేశ స్వాతంత్రానికి విలువ లేకుండా పోయింది. ఆగస్ట్ పదిహేను అంటే అది ఒక సెలవు దినంగా భావిస్తున్నారు తప్ప ఆ రోజు విశిష్టతను ఎవరూ చెప్పలేని పరిస్థితి. ఒకనాడు మన దేశం బానిసత్వంలో మగ్గుతూ ఎన్నో దురవస్థలు పడుతున్న వేళ కొన్ని దశాబ్దాల పాటు సాగిన పోరాటంలో ఎందరో అసువులు బాసి సాధించుకున్నది మన దేశ స్వాతంత్రం. అటువంటి దేశాన్ని ఒక్కటిగా కలిపి ఉంచాలనుకున్నప్పుడు పుట్టిన ఆలోచనా ఫలితమే భారత రాజ్యాంగం. ఒకరిద్దరు కాదు ఎందరో పండితులు కలసి మనకు ఈ రాజ్యాంగాన్ని రచించి అందించారు. ఈ దేశంలో ముందు తరాల సంగతి ఎలా ఉన్నా ఇప్పటి వారికి గణ తంత్ర వేడుకల ప్రాధాన్యత అన్నది తెలియడంలేదు. ఎందుకు ఆ రోజున పండుగగా జరుపుకుంటామన్నది అర్ధం కాదు. ఈ దేశానికి మరో స్వాతంత్ర దినంగా ఆ రోజుని భావించి మన పూర్వీకుల, దేశ భక్తులను మనపూర్వ కంగా స్మరించుకుటాం. వారి ఆశయాల సాధన కోసం శపధం చేస్తాం. ఆ రోజున రాష్ట్రపతి ఇచ్చే సందేశం దేశంలోని కోటానుకోట్ల మంది ప్రజానీకం ఆకాక్షలకు ప్రతిబింబంగా ఉంటుంది. మరి దాన్ని ఎంతమంది వింటున్నారు. మరెంతమంది అర్ధం చేసుకుంటున్నారు అంటే సమాధానం నిరాశగానే వస్తుంది. రిపబ్లిక్ డేని సెలవు రోజుగా భావించే వారే ఎక్కువ.



ఈ దేశంలో పేద వాడు, పెద్ద వాడు అందరూ ఒకటే అన్న రాజ్యాంగం మౌలిక సూత్రాలను మరచిపోతున్నారు. చట్టాలకు అతీతం అన్న భావన చాలామందిలో పెరిగింది. అధికారంలో ఉన్న వారు దేన్ని లెక్కచేయని పరిస్థితి వచ్చారు. కులం, మతం ప్రాంతం అంటూ రెచ్చగొట్టే పెడ ధోరణులు పెచ్చుమీరుతున్నాయి. ఉన్న వాడు. లేని వాడు అన్న అంతరాలు బాగా పెరిగాయి. సంపద ఒక్క చోటే చేరుతోని. నానాటికీ పేదవాడు మరింత పేదగా మారుతూంటే, పెద్ద వారు ఇంకా పెరిగిపోతున్నారు. అన్ని విధాలుగా అసమానతలు, అషహనం పెరిగి శాంతి సౌభ్రాత్రుత్వం పూర్తిగా కొరవడిపోయాయి. ఒక్కమారు ఈ గణతంత్ర వేడుకల నుంచైనా ఆలోచన చేయాలి. ఈ మన రాజ్యాంగ నిర్మాతలు ఇదేనా మన నుంచి కోరుకున్నది. వారి ఇందుకోసమే దేశానికి స్వాతంత్రం తెచ్చింది. మనమంతా సోదర భావంతో మెలగాలని కోరుకుంటే ఈ విద్వేషాలతో దేశాన్ని అతలాకుతలం చేసే హక్కు ఎవరిచ్చారు. ఇది ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. నా దేశం గొప్పది అనుకోవడం కాదు. నేను కూడా గొప్పగా ఉండాలి. రాజ్యాంగ విలువలు పాటించాలి అనుకోవాలి. అపుడే రిపబ్లిక్ డే వేడుకలకు సార్ధకత. ఈ దేశం కొన్నిశతాబ్దాల పాటు పరాయి పాలనలో మగ్గింది. మన దేశాన్ని తురుష్కులు, ముస్లిములు, మొఘలాయీలు డచ్చివారు, బ్రిటిష్ వారు ఇలా అనేకమంది కలసి పాలించిన కాలం అక్షరాలా 1000 సంవత్సరాలు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చినది 1947 ఆగస్ట్ 15. నాటికి ఈ దేశం పూర్తిగా చిన్నాభిన్నమై ఉంది. ఈ దేశానికి, దేశ భౌగోళిక సమస్యలకు తగినట్లుగా అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగం అవసరమైంది. ఇక రాజ్యాంగ పరిషత్తును ఒకదాన్ని ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని రచించే ప్రక్రియకు పూనుకోవడం జరిగింది. 1946 జూలై 6న ఏర్పాటు చేయబడిన ఈ పరిషత్తులో సభ్యులుగా ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్. దేశ తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ ఉన్నారు. డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అప్పటి న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వ్యవహరించారు. 1949 నవంబర్ 26 తో రాజ్యాంగ రచన పూర్తి అయింది. జనవరి 26వ తేదీతో భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. మన రాజ్యాంగం గొప్పదనం ఏంటంటే ఇక్కడ అందరూ సమానమే. కులం, మతం, వర్గం. వర్ణం వంటివి ఏవీ పట్టించుకోకుండా అందరూ ఈ దేశ పౌరులేనని చాటి చెబుతోంది. ఈ దేశంలో అందరూ సమాన అవకాశాలు, స్వేచ్చా స్వాంతంత్రాలు కలిగి ఉంటారు. ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ అంతా కలసి సమ ధర్మం సూత్రంగా ఒకే దారంలోని పూలలా కలసి మెలసి జీవించాలని మన రాజ్యాంగం చెబుతోంది. మనది లౌకికవాద, ప్రజాతంత్ర రాజ్యాంగం. మన రాజ్యాంగం పౌరులందరికీ ఓ భగవద్గీత. అందరూ కచ్చితంగా పాటిస్తూ ఈ దేశాన్ని ప్రపంచంలోనే గొప్పగా ముందుకు తీసుకుపోవాలన్నది రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్ష. మన దేశం చాలా గొప్పది. సువిశాలమైన ఈ దేశానికి పటిష్టమైన రాజ్యాంగం ఉంది. ఈ దేశంలోని పౌరుల హక్కులను కాపాడుతూ అందరూ ఆనందంగా జీవింతే విధంగా మన రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగానికి రూపకల్పన చేశారు. భారత దేశానికి ఒక రాజ్యాంగం ఉండాలని, అది తిరుగులేకుండా ఉండాలని భావించి దేశంలోని ఎందరో మేధావులు, రాజనీతి కోవిదులు మూడేళ్ళ పాటు శ్రమ పడి రచించినది మన ఘనమైన రాజ్యాంగం 1946 నుంచి 1949 వరకూ మూడేళ్ళ పాటు రాజ్యాంగ రచన సాగింది. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. జనవరి 26 నే ఇందుకు ఎంచుకోవడానికి చారిత్రికమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్‌ని ఆ రోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర్ణయించారు. భారతదేశానికి సంబంధించిన మూడు జాతీయ సెలవుదినాల్లో ఇది కూడా ఒకటి. ఇది కాక భారత స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి మిగిలిన రెండు జాతీయ సెలవులుగా ఉన్నాయి.

-పివిఎస్ఎస్ ప్రసాద్, విశాఖపట్నం

వారణాసి..పరమేశ్వరుని సృష్టి

యావత్ విశ్వంలో సాక్షాత్తూ పరమేశ్వరుని సృష్టిగా వారణాసిని పేర్కొంటారు. ఆ లయకారకుడైన శివుడే ఈ నగరాన్ని నెలకొల్పినట్టు పురాణాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నో వేల సంవత్సరాల నుంచి కాశీ క్షేత్రంలో జనజీవితం విరాజిల్లుతోంది. పగలు, రాత్రి అని తేడా లేదు నిత్యం వేలాదిమంది యాత్రికులతో సందడిగా వుంటుందీ ఈ దివ్యక్షేత్రం. ద్వాదాశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన విశ్వనాథక్షేత్రంగా, విశాలాక్షి వెలసిన పవిత్ర భూమిగా, అన్నపూర్ణ నేలగా ఈ క్షేత్రం పేరుపొందింది. కాశీ అంటే పవిత్రక్షేత్రం. ఆ క్షేత్ర ప్రాశస్త్యాన్ని వర్ణించేందుకు మాటలు చాలవు. వేల ఆలయాలు, గంగా హారతి కార్యక్రమం, నిత్య పూజలు, భజనలు, అర్చనలు, భక్తుల రాకపోకలతో ఎప్పుడూ ఆధ్యాత్మికంగా గుబాళిస్తు వుంటుంది. అందుకనే కాశీ యాత్ర గురించి మన పూర్వీకులు కథలు కథలుగా చెబుతుంటారు. కాశీమజిలీ కథలు కూడా ఈ యాత్రా విశేషాలను వెల్లడిస్తూ రాసినవే. 'కాశ్యాన్తు మరణాన్ ముక్తి' కాశీలో కన్నుమూస్తే మోక్షం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

కాశీ విశ్వనాథుడు

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో విశిష్టమైనదిగా కాశీ విశ్వనాథుడిని పేర్కొంటారు. పవిత్ర గంగానదీ తీరాన వున్న ఈ మందిరంలో స్వామిని దర్శనం చేసుకుంటే ఎంతో పుణ్యం లభిస్తుందని పెద్దలు చెబుతారు. ఎన్నో వేల సంవత్సరాల నుంచి ఆలయం పలు దండయాత్రల్లో శిథిలమయింది. 18వ శతాబ్దంలో మహారాణి అహల్యాభాయి హోల్కార్ ఆలయాన్ని పునరుద్ధరించారు. రుగ్వేదం, రామాయణం, మహాభారతం, స్కందపురాణంలోని కాశీఖండంలో ఈ ఆలయం గురించిన వివరాలున్నాయి. గంగా నదిలో స్నానం చేసి స్వామివారిని దర్శించుకుంటే మంచిది. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కాశీ విశ్వనాథుని మందిర నమూనాలో దేవాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయాన్ని కూడా వీక్షించాలి.

కాశీ విశాలాక్షి

ఆ జగన్మాత కాశీలో విశాలాక్షిగా వెలిసారు. సతీదేవి చెవిపోగు పడిన ప్రదేశంలోనే ఏర్పడిన అమ్మవారి క్షేత్రమిది. జ్యోతిర్లింగంతో పాటు శక్తిపీఠం కావడంతో అందరికి ఈ క్షేత్రం ఆరాధ్యనిలయం. ఆ ఆదిదం పతులు స్వయంగా వెలసిన అరుదైన క్షేత్రాల్లో ఇది ఒకటి.

అన్నపూర్ణ ఆలయం

సకల ప్రాణకోటికి చోదకశక్తి ఆహారం. ఆహారాన్ని ఆ లోకమాతేఅందిస్తుంది కనుకే అన్నపూర్ణ మాతగా పిలుస్తారు. ఆమె కరుణా, కటాక్షాలు లేకపోతే విశ్వంలో ఆహారానికి కొరత ఏర్పడుతుంది. మానవాళి ఆకలి బాధలు తీర్చేందుకే ఆదిశక్తే అన్నపూర్ణ మాతగా కాశీక్షేత్రంలో వెలిశారు. రామ భక్త హనుమాన్ ఆలయం సంకట్‌మోచన్ మందిరాన్ని కూడా వీక్షించాలి.

ఆదిశంకరుని రచనలు...

అద్వైత సిద్ధాంతకర్త ఆదిశంక రులకు ఈ నగరంతో మంచి అను బంధముంది. ఆయన ఇక్కడే బ్రహ్మ సూత్రాలు, భజగోవిందం ... తదితర గ్రంథాలు రచించారు. రామకృష్ణపర మహంస, కబీర్, తులసీదాస్, రవి దాస్...ఈ క్షేత్ర ప్రాశస్త్యాన్ని తమ ప్రసంగాల్లో, రచనల్లో విశేషంగా ప్రస్తావించారు.

దిన ఫలాలు

శనివారం -26-1-2019

మేషం: చేపట్టిన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. బంధువులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. అనారోగ్య సమస్యలను అధిగమిస్తారు. స్వల్ప ధనలాభం ఉంది.

వృషభం: మిత్రులతో ఆనందంగా గడుపుతారు. పాత బాకీలు వసూలవుతాయి. సామాజిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

మిథునం: సంతానానికి నూతన ఉద్యోగాలు, హోదాలు లభిస్తాయి. సంఘంలో గౌరవం లభిస్తుంది. విలువైన వస్తువులను కానుకగా పొందుతారు. వాహన సౌఖ్యం ఉంది.

కర్కాటకం: మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలలో తొందరపాటు తగదు. ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు.

సింహ: ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. కుటుంసభ్యుల నుంచి సహాయ సహకారాలు అందుతాయి.

కన్య: దూర ప్రాంతాల నుంచి అందిన వార్త సంతోషానికి కారణమవుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు.

తుల: బంధువుల నుంచి కీలక సమాచారం అందుతుంది. భూవివాదాలు తీరి కొత్త ఒప్పందాలు కుదురుతాయి. శుభకార్యాలలో పాల్గొంటారు. సేవలకు గుర్తింపు లభిస్తుంది.

వృశ్చికం: మిత్రులతో ఏర్పడిన విభేదాలు తీరి ఊరట చెందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతారు.

ధనుస్సు: ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఆహ్వానం ఆనందానికి కారణమవుతుంది. రక్త సంబంధీకులతో సంతోషంగా గడుపుతారు.

మకరం: కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. స్థిరాస్తులను కొనుగోలు చేస్తారు.

కుంభం: ప్రయాణాలలో తొందరపాటు తగదు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులతో సంతోషంగా గడుపుతారు. సంతానానికి నూతన విద్య, ఉద్యోగవకాశాలు దక్కుతాయి.


మీనం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆర్థికంగా వృద్ధి సాధిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలలో సొంత నిర్ణయాలే శ్రేయస్కరం. ఆప్తులతో ఉల్లాసంగా గడుపుతారు.

గణతంత్ర మహామంత్రం

తూరుపు తెల్లారింది
వెలుతురు దూసుకొచ్చింది
దేశంస్వేచ్ఛా పతంగమయ్యింది
పరిగెత్తే తురంగమయ్యింది..!
మహా తురంగమయ్యింది!!
ఆనందం సంరంభం
భారతమాత సొత్తయ్యింది
భారతీయుల వంతయ్యింది!!
ఓ గమ్యం కోసం.. ఓ లక్ష్యం కోసం..
స్థితికోసం గతికోసం...
ప్రత్యేక ఆకృతి కోసం...
మనల్ని మనమే నియంత్రించుకునే-
మన దారుల్ని మనమే నిర్దేశించుకునే-
ద్వారాలు తెరుచుకున్నాయి.
ఓమహా భాష్యం సాకారమయ్యింది!
రాజ్యాంగం వెలసింది!!
'రాజ్యాంగమై! నిలిచింది!!!
అది ...మంత్రమయ్యింది
మహా మంత్రమయ్యింది!
గణతంత్రమయ్యింది!!
గణతంత్ర దినోత్సవమయ్యింది!!!
ఎర్రకోట బురుజులపై...
గణతంత్ర మంత్రమై మ్రోగుతోంది!
"మహా"మంత్రమై మార్మోగుతోంది!!
"బహుముఖ ప్రజ్ఞాప్రపూర్ణ"

-రమాప్రసాద్ ఆదిభట్ల
సెల్ : 93480 06669

భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించేందుకు కృషి చేసి తమ జీవితాలను అర్పించిన మహానుభావులు అందరికీ వందనములు!!



చరిత్రలో ఈరోజు -26



1925 : ప్రసిద్ధి చెందిన అమెరికన్ నటుడు, చిత్ర దర్శకుడు, సాహసికుడు, మానవతావాది పాల్ న్యూమాన్ జననం.
1935 : తెలుగు సినీ రచయిత, కవి, రాష్ట్ర పురస్కార గ్రహీత, వక్త, వ్యాఖ్యాత , రూపకకర్త, మరియు ఆకాశవాణి ప్రసంగికుడు భావశ్రీ జననం.
1950 :భారత్ గణతంత్ర రాజ్యంగా అవత రించింది.
1950: ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం అవతరించింది.
1950: భారత సుప్రీం కోర్టు పనిచెయ్యడం మొద లుపెట్టింది.
1956 : భారతదేశానికి చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారిణి డయానా ఎడుల్జీ జననం.
2010 : తెలుగు సినిమా ప్రముఖ నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు మరణం.
2015 : ప్రముఖ భారతీయ వ్యంగ్యచిత్రకారుడు ఆర్.కె.లక్ష్మణ్ మరణం. కృష్ణస్వామి అయ్యర్ లక్ష్మణ్ (అక్టోబర్ 23 1924 - జనవరి 26 2015) భారతదేశంలో ఎంతో పేరు తెచ్చుకున్న వ్యంగ్య చిత్రకారులలో ఒకడు. ముంబాయి నుండి ప్రచురించబడుతున్న ఆంగ్ల దిన పత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియాలో ప్రతిరోజూ వ్యంగ్య చిత్రాలు వేస్తూ ఉంటాడు. కొన్ని దశాబ్దాల నుండి ఒకే వార్తా పత్రికలో పనిచేస్తూ, తన కార్టూన్లకు ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాడు. ఇతను ముఖ్యంగా రాజకీయ వ్యంగ్య చిత్రాలను వేస్తూంటాడు. ఇతను సృష్టించిన సామాన్య వ్యక్తి పాత్ర కార్టూన్ల చరిత్రలో అత్యంత పేరు తెచ్చుకున్న పాత్ర.. ఇతడు 1983వ సంవత్సరంలో, ఒక కార్యక్రమానికి బెంగుళూరు వెళ్ళినప్పుడు ఒక పత్రికా విలేఖరి "ఇప్పటికీ మీరు కార్టూన్లు వెయ్యటంలో ఆనందం పొందుతున్నారా" అని అడిగినప్పుడు, "ఇదేం ప్రశ్న!? తప్పకుండా ఆనందిస్తున్నాను, నాకు ఇది పుట్టుకతో వచ్చిన కళ " అని సమాధానమిచ్చాడు. ఇతడు రాజకీయ కార్టూన్లు వేసి భారత దేశంలో ఉన్న రాజకీయ నాయకులందరినీ కూడా ఆటపట్టించి, వారిమీద సద్విమర్శలు చేసి రాజకీయ రంగాన్ని సరైన పంథాలో నడిపించటానికి తనవంతు కృషి చేశాడు. ఎంత ఆట పట్టించినా, లక్ష్మన్ అంటే, రాజకీయ నాయకులందరికీ గౌరవం అంతకుమించి ఎనలేని ప్రేమ. 2003వ సంవత్సరంలో తీవ్ర అస్వస్థులై ఆసుపత్రి పాలైనప్పుడు, దేశంలోని హేమాహేమీలందరూ వీరి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు ఆదుర్దాతో వాకబు చేశాడు.

మహాభారతం

అప్పుడిలా అన్నాడు శల్యుడు మళ్ళీ."అడుగడుగునా ఈ అపశకునాలేమిటి కర్ణా! వింటున్నావా? నక్కల గుంపులు ఎలా ఆక్రోశిస్తున్నాయో! ఎదురుగాలి చూశావా? రథాన్ని ఎలా అడ్డుకుంటోందో? ఆకాశంలో అన్ని గద్దలేమిటి? ఎందుకని అవి మన చుట్టూనే తిరుగుతున్నాయి? కాకులెందుకు కర్ణకఠోరంగా అరుస్తున్నాయి"శల్యుని మాటల్ని విననట్టే వూరుకుని, సంగ్రామ సన్నాహాలు అరంభించాడు కర్ణుడు."కర్ణా" పిలిచాడు శల్యుడు.'చెప్పు' అన్నట్టుగా చూశాడు కర్ణుడు."అడుగో అర్జునుడు!

కపీంద్ర ధ్వజం కనిపిస్తోంది చూశావా? గాండీవ కోదండ టంకారాలు కూడా వినవస్తున్నాయి. వింటున్నావా? త్రిగర్త శూరులతో పోరాడుతున్నాడు అర్జునుడు. గమనించు" అన్నాడు శల్యుడు."గమనించాను. అయితే అర్జునుడి ముఖం ఎందుకు అలా వాడిపోయి ఉంది? త్రిగర్త శూరులతో యుద్ధం అంటే భయంగా ఉందేమో పాపం" జాలిపడ్డాడు కర్ణుడు."పిచ్చివాడా! సముద్ర విజృంభణ చూసి వరుణదేవుడు భయపడతాడా చెప్పు? అర్జునుడికి భయం అన్నదే తెలియదు. ఆ వీరాగ్రణిని ఓడించడం ఎవరి తరం కాదు. ఒకవేళ అర్జునుడు ఓడిపోయాడు అని అనుకున్నా ధర్మజ, భీమసేన, నకుల సహదేవుల్ని ఓడించడం అసాధ్యం.

పాండవులు పరమ ధర్మ పరాయణులు. అందువల్ల వారినే విజయం వరిస్తుంది. యతో ధర్మస్తతో జయః" అన్నాడు శల్యుడు.త్రిగర్త శూరులు ఉన్నారన్న ధైర్యంతో కౌరవ వాహిని, అర్జునుడు ఉన్నాడన్న బలంతో పాండవ సేన ఒకదానితో ఒకటి తలపడి ఘోర సంగ్రామాన్ని ప్రారంభించాయి.

వేల కొలది కొమ్ముటేనుగుల మధ్య నిలబడి, నిరంతర శర ప్రయోగాలతో భీముని ఎదుర్కొ న్నాడు దుర్యోధనుడు. ధర్మరాజును ఎదుర్కొన్నాడు కర్ణుడు.



కుమారుల సాయంతో చెలరేగిన కర్ణుడు

అతని ధాటికి తట్టుకోలేకపోతున్న అగ్రజుని ఆదుకునేందుకు అర్జునుడు ముందుకు ఉరికాడు.

దగ్గరకు చేరుకున్న అర్జునునితో ఇలా అన్నాడు ధర్మరాజు."కర్ణుని అతిలోక చాతురి గమనించావా? అతను రూపొందించిన మొగ్గరాన్ని చూశావా? దాన్ని చూస్తోంటే మన సైన్యాన్ని అది చెల్లా చెదురు చేయగలదనిపిస్తోంది.

ఆందోళనగా ఉంది. దాన్ని ఎదుర్కొనేందుకు నువ్వేదయినా చెయ్యాలి""చేసేదొకటే అగ్రజా! కర్ణుని సంహరించడమే ప్రథమ కర్తవ్యం" అన్నాడు అర్జునుడు."అయితే ఆలస్యం ఎందుకు? కర్ణుని ఎదుర్కో" అన్నాడు. అర్జునుడు కర్ణుని ఎదుర్కొనేందుకు ముందుకురికాడు. అయితే అతన్ని త్రిగర్త శూరులు అడ్డుకున్నారు. భయంకర యుద్ధం జరిగింది వారి మధ్య. అసంఖ్యాకంగా త్రిగర్త శూరులు మరణించారు."చూశావా కర్ణా! త్రిగర్త శూరులు ఏమయ్యారో" అన్నాడు శల్యుడు.

పట్టించుకోలేదు కర్ణుడు. దుర్యోధనుని సహకారంతో పాంచాల వాహినిలోకి ప్రవేశించి శరవర్షాలతో అనేకుల శీర్షాలు ఖండించాడు. తర్వాత కృప శకుని కృతవర్మాది యోధులను ఎదుర్కొని ఎడతెగని పోరాటం చేస్తోన్న ప్రత్యర్థి సైన్య సమూహాలను తన బాణాగ్ని జ్వాలలకు ఆహుతి చేశాడు.

అప్పుడు కర్ణునికి అడుగడుగునా కుమారులు సుషేణ, సత్యసేన, వృషసేనులు చక్ర సంరక్షకులై సాయపడ్డారు. కుమారులు ముగ్గురితో కర్ణుడు అరి భయంకరుడై వీర విహారం ప్రారంభించాడు. ఆ విహారాన్ని ధృష్టద్యుమ్నుడు, శిఖండి, సాత్యకి, నకుల సహదేవులు, ద్రౌపదీ తనూజులు అడ్డుకున్నారు.

పాడి రైతులకు విశాఖ డెయిరీ సాయం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: అనకాపల్లి మండలంలో ఇటీవల సహజ మరణం పొందినఇద్దరు రైతుల కుటుంబాలకు విశాఖ డెయిరీ ఆర్థిక సాయం అందించింది. విశాఖ డెయిరీ పాడిరైతు వెన్నెం రెడ్డి రాము, గంబా ఈశ్వరరావు మృతి చెందడంతో వారి కుటుంబాలకు డెయిరి పాడిరైతుల సంక్షేమ పథకం ద్వారా 60 వేల రూపాయలు చొప్పునవారి కుటుంబ సభ్యులైన కన్నం రెడ్డి పెంటమ్మ, గంబా పార్వతిలకు అనకాపల్లి మేనేజర్ రెడ్డి వరప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూట్ సూపర్ వైజర్ ఎస్.రాంబాబు, సంస్థ అధ్యక్షులు గాన శెట్టి రాజు నాయుడు, అనకాపల్లి మండల టిడిపి అధ్యక్షులు పచ్చికూర రాము, ఎమ్‌పిటిసి ఎన్.సూరిబాబు, వేతన కార్యదర్శి ఎస్.రమణ పాడిరైతులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీవో ఎంవీ సూర్యకళ

18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి
ఆర్డీవో ఎంవీ సూర్యకళ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
18ఏళ్లు నిండిన విద్యార్థులతో పాటు ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో ఎంవీ సూర్యకళ అన్నారు. శుక్రవారం ఉదయం పెద్ద హైస్కూలు నుంచి విద్యార్థులు, పట్టణ ప్రముఖులతో నిర్వహించిన ర్యాలీని ఆర్డీవో సూర్యకళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు పొందడం ఎంత ముఖ్యమో దానిని వినియోగించుకోవడం కూడా అంతే ప్రధానమని ఆమె అన్నారు. కులమతాలకు అతీతంగా దేశానికి, రాష్ట్రానికి సేవ చేసే నాయకులను ఎన్నుకోవాలని ఆమె సూచించారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుందని, యువత, విద్యార్థులు ఓటు కలిగి ఉండి సమర్ధవంతమైన నాయకుడు ఎవరన్నది ఒక అవగాహనకు వచ్చేలా చొరవ చూపించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎంవీ సూర్యకళ నెహ్రూచౌక్ జంక్షన్‌లో ఓటర్ల ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బీవీ రాణి, ఎంఈవో దివాకర్, జీవీఎంసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ, దువ్వూరి శ్రీనివాసరావు, ఆర్ఐలు అచ్చిబాబు, నవీన్, ఎన్‌సీసీ అధికారులు లెక్కల రమణ, నీలావతి తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో... జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటును కలిగి ఉండాలని తహశీల్దార్ లోకవరపు రామారావు అన్నారు. శుక్రవారం ఉదయం మాడుగుల బస్టాండ్ ఆవరణలో ఆర్‌సీఎం పాఠశాల విద్యార్థులచే ర్యాలీ ఏర్పాటు చేసి మానవహారం నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి ఓటు విలువ తెలుసుకొండి, ఓటును అమ్ముకోవద్దంటూ నినాదాలు చేశారు. అనంతరం జూనియర్ డిగ్రీ కాలేజీలలో విద్యార్థిని, విద్యార్థులకు, ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సీహెచ్ నాగమ్మ, ఆర్ఐలు ఎం.నానిబాబు, వెంకటరావు, ఎలక్షన్ డీటీ బీవీ శేషగిరిరావు, సీనియర్ అసిస్టెంట్ మజ్జి లక్ష్మీకాంత్‌తో పాటు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నక్కపలిలో... మండల కేంద్రమైన నక్కపల్లి హైస్కూలులో శుక్రవారం తొమ్మిదవ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె.జయప్రకాష్ మాట్లాడుతూ ఓటు ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. ఓటు విలువ గురించి అందరికీ అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి డీవీడీ ప్రసాద్, ఎలక్షన్ డీటీ కోటేశ్వరరావు, ఎంపీటీసీ శేషారత్నం, మండల సలహాదారు కె.బాబ్జిరాజు, 30పడకల ఆసుపత్రి ఛైర్మన్ కె.వేంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కశింకోటలో.. మండల కేంద్రమైన కశింకోట జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం తహశీల్దార్ జ్ఞానవేణి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం గ్రౌండ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జ్ఞానవేణి మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీవీ సత్యనారాయణ, ఈవోఆర్డీ వీరభద్రం, ఎంఈవో మధుసూదనావు, పాలిటెక్నిక్ కళాశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు, డీపీఎన్ హైస్కూలు హెచ్ఎం శ్రీధర్, డిప్యూటీ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో.. ఓటు అనే రెండక్షరాలకు ప్రపంచ గతిని మార్చే శక్తి ఉందని కైట్స్ డిగ్రీ కాలేజ్ యువతీ యువకులకు ఓటర్లు దినోత్సవం సందర్భంగా పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నాం. ఓటర్ నినాదం 7వ భారతీయ ఓటర్ల దినోత్సవం 2017. జనవరిలో జరుపుకున్నాం. భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు అయినటువంటి ఓటు హక్కు 18 సంవత్సరాలు నిండిన యువత యువకులు నుండి వృద్ధుల వరకు వినియోగించుకుంటూ ఈ సందర్భంగా కైట్స్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి మాట్లాడుతూ మనందరిలో ఓటు హక్కు కల్పించిన బాధ్యత కర్తవ్యం అందరిపై ఉందని 'న్యూస్ లీడర్' ఇంటర్వ్యూలో కైట్స్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి తెలిపారు.

రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో.. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల నుండి ర్యాలీ గా బయలుదేరి భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవడం గర్వపడవలసిన విషయం భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రజలందరూ వినియోగించుకోవాలని అవగాహన కల్పిస్తూ మండలంలో 53 వేల 429 మంది ఓటు హక్కును వినియోగించుకోవాలని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద చేరుకుని విద్యార్థులు రెవెన్యూ అధికారులు మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణమూర్తి, ఆర్ఐలు విజయలక్ష్మి, సురేష్ వీఆర్వోలు హేమలత, హరిబాబు, మండల ఎంఈఓ దేవరాయలు, ప్రధానోపాధ్యాయురాలు కె విజయ తదితరులు పాల్గొన్నారు.

కురుపాంలో.. ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం సబ్ కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. శుక్రవారం కురుపాంలో జరిగిన జాతీయ ఓటరు దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

దుంబ్రిగుడలో.. జాతీయ ఓటు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం దుంబ్రిగుడ గ్రామంలో గురువారం స్థానిక జూనియర్ కళాశాల, రెవెన్యూ అధికారులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఓటు హక్కు ప్రతీ ఒక్కరూ తప్పక వినియోగించుకోవాలని విద్యార్థులకు నినాదాలు చేశారు. అలాగే18 ఏళ్లు నిండిన వారందరూ ఓటు హక్కు కలిగి ఉండాలని నినాదాలు చేశారు.



మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమణ

ఎలమంచిలిలో.. సమాజంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమణ అన్నారు. శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమణ మాట్లాడుతూ గతంలో 30శాతం ఓటింగ్ ఉండేదని, ఇప్పుడు ప్రజలలో అవగాహన పెరిగి 75-80శాతం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అప్పలరాజు, కళాశాల ప్రిన్సిపల్స్ మలయాద్రి, వినోద్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలి

సబ్బవరం, న్యూస్‌లీడర్:
18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును కలిగి ఉండాలని స్థానిక తహశీల్దార్ పైలా రామారావు కోరారు. ఈ మేరకు శుక్రవారం భారత దేశ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మూడు రోడ్ల కూడలిలో మానవ హారం నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కాంక్షింప మంచి నాయకుడుని ఎన్నుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్‌నాయుడు, ఆర్ఐ రాజు, శివ, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇవ్వాలి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలో శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకొని ప్రజలకు రక్షణగా నిలవాలని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం నూతనంగా పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన తాతారావు ఎమ్మెల్యే పీలా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పీలాను బొక్కే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.



ఎమ్మెల్యే పీలాను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ సీఐ తాతారావు

గణతంత్ర వేడుకలను విజయవంతం చేయండి

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
దేశ ప్రజలంతా కలిసి జరుపుకునే అతిపెద్ద జాతీయ పండగ దినమే గణతంత్ర దినోత్సవం. భారతదేశం నేడు భారత రాజ్యాంగం అమలు జరపబడిన రోజు జనవరి 26, 1950 నుంచి గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్‌డే) ను జాతీయ పండగగా అంగరంగ వైభవంగా జరుపుకుంటుంది. 1950 జనవరి 26న బ్రిటీషు కాలంనాటి భారత ప్రభుత్వచట్టం 1935 రద్దయి... భారతదేశం సర్వసత్తాక, సామ్యవాది, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించింది. ఈ రాజ్యాంగాన్ని రూపొందించడానికి తన ఆరోగ్యాన్ని పణ్ణంగాపెట్టి రాత్రి పగలు ఎంతో శ్రమించి ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి ప్రజాస్వామ్య విధానంలో భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించారు. మన రాజ్యాంగంలోని ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తించబడింది. కనుకనే నేడు ఈ గణతంత్ర వేడుకలలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో భారత రాజ్యాంగం గురించి వివరిస్తూ రాజ్యాంగా నిర్మాత ఆపూర్వ శిలకార్పుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన త్యాగాలను ప్రతి ఒక్క భారతీ యుడు స్మరించుకోవాలని జై భీమ్‌సేన అధ్యక్షులు, అంబేద్కర్ ఇండియన్ మిషన్ అనకాపల్లి కన్వీనర్ రేబాక మధుబాబు తెలిపారు.

క్యాన్సర్ బాధితురాలికి సీఎం సహాయ నిధి



అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో అనకాపల్లి పట్టణంలోని గాంధీ నగరంకి చెందిన సురిశెట్టి గౌరీ (34) గత కొంతకాలంగా బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతుంది. ఈమెకు చికిత్స కోసం సీఎం సహాయ నిధి నుండి 2 లక్షల 50 వేల చెక్కును ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 17 కోట్ల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను పేదలకు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో కొణతాల రత్నకుమారి, రమణ, బుద్ధ రమణాజి తదితరులు పాల్గొన్నారు.

'31న అసెంబ్లీ ముట్టడి' గోడ పత్రిక ఆవిష్కరణ

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్:
అచ్యుతాపురం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో కంట్రిబ్యూటరీ పింఛన్ పథకం సీపీఎస్. రద్దు కోసం నిర్వహించే ఛలో అసెంబ్లీని ఉపాధ్యాయులు ఉద్యోగులు విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సమాఖ్య ఏపిటీఎస్. నాయకులు కోరారు. ఈనెల 31న జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార గోడ పత్రికను స్థానిక ఉన్నత పాఠశాలలో ఏపీటీఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం దానికి నిరసనగా అసెంబ్లీ ముట్టడిస్తున్నట్లు వారు తెలిపారు ఉపాధ్యాయులు ఉద్యోగులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీ సిపిఎస్ఈఏ మండల అధ్యక్షులు పట్నాల నాగేశ్వరరావు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు మోటూరు త్రినాథ స్వామి ఉపాధ్యాయులు బాపు నాయుడు శాస్త్రి విజయలక్ష్మి నక్కా అప్పల నాయుడు పాల్గొన్నారు.



గణబాబు హయాం.. అవినీతిమయం
వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయ ప్రసాద్



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: విశాఖ పశ్చిమ నియోజకవర్గం అధికార పార్టీ ఎమ్మెల్యే గణబాబు అక్రమమముగా అవినీతితో ఏ పని జరగాలన్నా ఏ పని చేయాలన్నా ఆయన ఆయన కృషితోనే అవుతుందనడానికి ఉదాహరణ పశ్చిమ నియోజకవర్గం అని మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ అన్నారు. ఈ మేరకు విశాఖ పశ్చిమ నియోజకవర్గం వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షురాలు ముర్రు వాణి నానాజీ ఆధ్వర్యంలో 41వ వార్డు తుమ్మడపాలెంలో 188, 189, 206, 211, 212, 213లలో గడప గడపకి నవరత్నాలు కార్యక్రమం నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పార్టీ నాయకులు, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ కలిసి సభను ఉద్దేశించి నగర వైస్సార్‌సీపీ అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ మాట్లాడారు. ముందుగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం 41వ వార్డు తుమ్మడపాలెం లోబూత్ నంబర్స్ 188,189,206,211,212,213లలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా గడప గడపకి నవరత్నాలు కార్యక్రమం నిర్వహించారు. అధికార పార్టీ ముఖ్యమంత్రి చంద్ర నారా చంద్రబాబు నాయుడును ఇక్కడ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు త్వరలో ప్రజలు ఓటు అనే యంత్రంతో ప్రజలు తరిమి కొడతారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు ముర్రువాణి నానాజీ, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, బాకీ శ్యామ్ కుమార్‌రెడ్డి, జియ్యని శ్రీధర్, దాడి సత్యనారాయణ, శ్రీదేవి వర్మ, రంగారావు, ఎంవి అర్జునరావు, అప్పలరాజు, అనిత, కమలమ్మ పార్టీ శ్రేణులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించిన ఘనత సీఎందే
ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కె.కోటపాడు, న్యూస్‌లీడర్: మాడుగుల నియోజక వర్గం నాలుమండలాల్లో పలు అభివృద్ధి పనులకు సుమారు 3కోట్ల రూపాయలు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సంధర్భంగా మండలకేంద్ర కోటపాడు ఎగువ శెట్టి బలిజ వీధిలో 5లక్షల రూపాయలతో మంజూరైన కమ్యూనిటీ హాలుకు ఎంపి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంఖుస్థాపన ఛేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తుందని అన్నారు డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ పథకం క్రింద త్వరలో ప్రతీ మహిళలకు 10 వేల రూపాయల, వాళ్ల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని అన్నారు. అలాగే అటోరిక్షాలకు జీవతకాలం పన్ను మినహాయింపు చేసిందని దీనికి ప్రతీ ఒక్క అటోరిక్షా డ్రైవర్ల కుటుంబాలు తెలుగుతేశం ప్రభుత్వానికి రుణపడి వుండాలని అనకాపల్లి ఎంపి ముత్తం శెట్టి శ్రీనివాసరావు



అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనులకు గాను కోటపాడు మండలం 12 పనులకు గాను 65 లక్షల రూపాయలు, దేవరాపల్లి మండలానికి 21 పనులకు గాను 70లక్ష, చీడికాడ మండలనానికి 11 పనులకు 46లక్షలు, మాడుగుల మండలానికి 12 పనులకు 35 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఎంపి. ముత్తంశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో తేశం పార్టీ నాయుకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



చంద్రబీమా సొమ్మును అందిస్తున్న శివకుమార్

నిరుపేదలకు అండగా చంద్రన్న బీమా


మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలం కేజేపురంలో శుక్రవారం టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆళ్ల శివకుమార్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన కర్రి దేముళ్లు భార్య వెంకటలక్ష్మికి ఐదువేల రూపాయల చెక్కును అందించారు. మిగతా వచ్చే నగదును వెంకటలక్ష్మి పేరున బ్యాంకులో జమచేస్తామని శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు వేగి గాంధీ, బుద్దా కోటి, బుద్దా జగ్గారావు, కర్రి సతీష్, కర్రి నానాజీ పాల్గొన్నారు.

స్వర్గలింగేశ్వర ఆలయానికి మెట్లు ఏర్పాటు

మాడుగుల, న్యూస్‌లీడర్: పారధి సారధి ఆలయం సమీపంలో ఉన్న పురాతన ఆలయంగా ప్రసిద్ధిగాంచిన శ్రీస్వర్గలింగేశ్వర ఆలయం శిథిలం కావడంతో ఆలయం పునర్నిర్మాణానికి మండల ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల వెంకటరావు రెండు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంతో ఆలయానికి మరమ్మతులు చేయించి నూతనంగా మెట్లు ఏర్పాటు చేశారు. దీంతో ఆలయానికి వెళ్లే భక్తులకు మార్గం ఏర్పాటయింది. అలాగే ఆలయం ముందు భాగంలో భక్తులు కూర్చోవడానికి నీడను ఏర్పాటు చేయాలని రేకుల షెడ్డు నిర్మాణానికి మరో 70వేల రూపాయలు నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం ఆలయం ముందు భాగంలో మెట్లకు టైల్స్ వేస్తున్నామని పెరుమాళ్ల వెంకటరావు తెలిపారు.



ఘన వ్యర్థాల తయారీతో పంచాయతీలకు ఆదాయం
డీఎల్ పీఓ శిరీషారాణి



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: అచ్యుతా పురం మండల కేంద్రంలో పంచాయితీలో సంపద సృష్టించడానికి ప్రజలం దరూ కలిసి రావాలని నర్సీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎ ల్‌పిఓ) శిరీషా రాణి. జిల్లా సంపద కేంద్రాలను సమన్వయకర్త నాగలక్ష్మి మండలంలో దొప్పర్ల నునపర్తి గ్రామాల్లో నిర్మించిన ఘన వ్యర్థాల తయారీ కేంద్రాలను గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎల్‌పిఓ శిరీష రాణి మాట్లాడుతూ పంచాయతీలో వ్యర్థాల నిర్వహణ పారిశుధ్యం మెరుగు పరచడంతో పాటు ఆదాయం పెంచడానికి వీటిని పెద్ద ఎత్తున నిర్మించా మన్నారు. ప్రజల అవగాహన పెంచుకొని ప్రజలకు అవగాహన కల్పిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బలరాముడు, ఈఓఆర్డి పం చాయితీ స్పెషల్ ఆఫీసర్ వాసుదేవరావు, పంచాయతీ కార్యదర్శిలు సత్య నారాయణ, రవి, సోమినాయుడు, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి రూ. కోటి 90 లక్షల నిధులు



నర్సీపట్నం, న్యూస్‌లీడర్:
నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కోటి 90 లక్షల రూపాయల నిధులు విడుదల చేశామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. శుక్రవారం నర్సీపట్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల రామాలయం ఆలయాల అభివృద్ధికి మంజూరైన పత్రాలను అందజేశారు. నర్సీపట్నం లో ఉన్న ఆలయానికి స్వయంగా అయ్యన్న పాత్రుడు 10 లక్షల రూపాయలు ప్రభుత్వానికి కట్టారు. ఈ ఆలయ అభివృద్ధికి 40 లక్షల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది. ప్రజల నుంచి చందాలు వసూలు చేయకుండా పది లక్షల రూపాయల నిధులను ప్రభుత్వానికి చెల్లించడం జరిగినట్టు తెలిపారు. అలాగే మాకవరపాలెం మండలం తామరాం గ్రామ ప్రజలు 8 లక్షల రూపాయలు ప్రభుత్వంకి చెల్లించగా ప్రభుత్వం 30 లక్షల రూపాయలు మంజూరు చేసిందన్నారు. నాతవరం మండలం చమ్మచింత రామాలయం అభివృద్ధికి ప్రజలు ఆరు లక్షలు చెల్లించిగా ప్రభుత్వం 24 లక్షల రూపాయలు మంజూరు చేసిందన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ లోని జోగినాథం పాలెం రామాలయం అభివృద్ధికి ఎనిమిది లక్షల రూపాయలు చెల్లిస్తే ప్రభుత్వం 32 లక్షల రూపాయలు మంజూరు చేసిందన్నారు. సుబ్బా రాయుడు పాలెం రామాలయం అభివృద్ధికి ఆరు లక్షల రూపాయలు చెల్లిస్తే ప్రభుత్వం 24 లక్షల రూపాయలు మంజూరు చేసిందన్నారు ఆలయాల అభివృద్ధి పనులు కొద్దిరోజుల్లోనే ప్రారంభిస్తామని తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంలో మొత్తం 5940 గ్రూపులు ఉన్నాయని ఇందులో సుమారు 70 వేల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని తెలిపారు .వీరందరికీ ఒక్కో మహిళకు త్వరలోనే పది వేల రూపాయల చొప్పున అందజేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన డ్వాక్రా సంఘాలకు మాత్రమే ఈ నిధులు ఇస్తామని అర్హతలేని సంఘాలకు ఇవ్వడం జరగదని చెప్పారు. నియోజకవర్గంలో ఆరు డ్వాక్రా గ్రూపులు సక్రమంగా పనిచేయడం లేదని ఇలాంటి గ్రూపులకు ప్రభుత్వ సహాయం లభించదని చెప్పారు.

ఫిబ్రవరి 3న పదవ తరగతి విద్యార్థులకు విజ్ఞానోత్సవం


మునగపాక, న్యూస్‌లీడర్: స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఫిబ్రవరి మూడవ తేదీన పదవ తరగతి విద్యార్థులకు విజ్ఞానోత్సవం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధి కేవీ రమణ చెప్పారు. ఈ మేరకు దీనికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం కశింకోట డీపీఎన్ జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు నమూనా పరీక్ష, విషయ నిపుణులచే అవగాహన, పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరచినవారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ విజ్ఞానోత్సవంలో పాల్గొనే విద్యార్థులు ఈ నెల 30వ తేదీలోపు ఆయా పాఠశాలల హెచ్ఎంలవద్ద నమోదు చేసుకోవాలని ఇతర వివరాలకు 8096214216 ఫోన్‌నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.సత్యనారాయణ మూర్తి, కేవీ సూర్యనారాయణ, బి.అచ్యుతకృష్ణ, పి.జగన్నాథం, సన్యాసినాయుడు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం


డ్వాక్రా సదస్సుకు భారీగా మహిళల తరలింపు

దుంబ్రిగూడ, న్యూస్‌లీడర్:
విశాఖలో జరిగే డ్వాక్రా సదస్సు విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి డ్వాక్రా మహిళలను భారీగా తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మండలం నుండి డ్వాక్రా మహిళలను భారీగా తరలించేందుకు అధికారులు ఆర్టీసీ బస్సుల ఏర్పాటు చేశారు. మండలంలో ఉన్న డ్వాక్రా మహిళలను సదస్సు తరలించేందుకు స్థానిక వెలుగు సిబ్బంది సహాయంతో భారీ ఏర్పాట్లు చేశారు. ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రావడంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు చర్యలు చేపట్టారు. ఇది ఇలా ఉండగా సిఎం పర్యటన సందర్భంగా భారీ జనాన్ని తరలించేందుకు అధికారులు ఆర్టీసీ బస్సుల ఏర్పాటు చేయడంతో పాడేరు ఆర్టీసీ డిపో పరిధిలో బస్సులను విశాఖ తరలించడంతో సమయానికి బస్సులు రాక గిరిజనులు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



ఓటుహక్కు వజ్రాయుధం

చింతపల్లి, న్యూస్‌లీడర్:
ఓటుహక్కు వజ్రాయుధం అని చింతపల్లి తహసిల్దార్ వి సత్యనారాయణ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలో రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధులు పలు కార్యక్రమాలు చేపట్టారు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ ఓటర్లను ఈ సందర్భంగా సత్కరించారు. తాసిల్దార్ కార్యాలయం నుంచి మండల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపి కావడం మచ్చమ్మ జడ్పిటిసి పద్మకుమారి ఎంపీడీవో ప్రేమాకర్ పాల్గొన్నారు.



రక్షణ రంగ పరిరక్షణ, పెన్షన్ సాధన కోసం పోరాడుదాం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: "రక్షణ రంగ పరిరక్షణ, పెన్షన్ సాధన కోసం రెండో రోజు సమ్మె జయప్రదం చేసిన రక్షణంగ కార్మిక వర్గానికి అభినందనలు" అన్నారు సిఐటియు ప్రధాన కార్యదర్శి జగ్గునాయుడు గారు, నేవల్ డాక్‌యార్డ్ విజయనగర్ గేట్ వద్ద ఈరోజు అఖిలపక్ష కార్మిక సంఘాలు, యూనియన్లు ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె సందర్భంగా జరిగిన బహిరంగ సభలో పై మాటలు అన్నారు. దేశభక్తి గురించి మాట్లాడే బిజెపి నాయకులు, మోడీ గారు దేశాన్ని విదేశీ, స్వదేశీ బహుళజాతి సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారని చెప్పారు. రక్షణరంగ సంస్థలు దీనికి మినహాయింపు కాదు అని చెప్పారు. ఒకసారి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలుగా ఎన్నికైన వారికి జీతాలు లక్షల్లో పెంచుకున్నారు, అనేక రాయితీలు పొందుతున్నారు, పెన్షన్లు పెంచుకున్నారు, వారు చనిపోతే కుటుంబాలకు పెన్షన్‌లు పొందుతున్నారు. దేశం కోసం 40 సంవత్సరాలు జీవితాలను దారపోసె రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు



పెన్షన్ లేకుండా చేయడం దుర్మర్గం అన్నారు. పెన్షన్ సాధించుకునే వరకు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన ఎన్‌సిఇయు గౌరవ అధ్యక్షులు, డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ శ్రీరెడ్డి వెంకట్రావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సమ్మె రెండో రోజు జయప్రద జరుగుతుందని చెప్పారు. ఎన్ఎడిలో 100% ఎన్‌డివిలో 85% సమ్మె జరిగినట్లు చెప్పారు. రక్షణ సంస్థలు ప్రైవేటీకరించడం అంటే దేశ భద్రతకు ముప్పు తేవడం అన్నారు. లాభాల కార్పొరేట్ సంస్థలకు. ముడుపులు పాలకుల కోసం రక్షణ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నారని ఉదాహరణకు వివరించారు. ఐఎన్‌సిఇయు ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రెడ్డి, ఎన్‌సిఇయు ప్రధాన కార్యదర్శి పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడో రోజు కూడా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిపిఎంఎస్ నాయకులు విద్యాసాగర్ సభకు వందన సమర్పణ చేశారు. ఓపిఎస్ ఇవ్వాలని, రక్షణరంగాన్ని కాపాడుకుంటామని, నినాదాలతో సభ ప్రాంగణం మార్మోగిపోయింది. నాయకులు కార్యకర్తలు 6 వందల మంది పాల్గొన్నారు.

ఇక జనంలోకి బీజేపీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో నగర అధ్యక్షులు ఎం నాగేంద్ర అధ్యక్షతన నగర పదాధికారుల, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు విశాఖపట్నం ఎంపీ కంభంపాటి హరిబాబు, మహిళా మోర్చా జాతీయ ఇంచార్జి విశాఖపట్నం పార్లమెంట్ క్లస్టర్ ఇంచార్జి డి పురంధేశ్వరి, ఎమ్మెల్యే పీవీఎన్ మాధవ్ విచ్చేసారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ రానున్న రోజు లలో జరుగబోవు కొన్ని ముఖ్యమైన కార్యక్రమాల వివ రాలు అందరికి వివరించారు. అవి ఏమనగా జనవరి 27వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్‌కీబాత్ కార్యక్రమంతో నగరంలోని అన్ని పోలింగ్ బూత్‌ల నందు కార్యకర్తలను సమా వేశపరిచి తిలకింపజేయడం. ఫిబ్రవరి 4న 7 పార్లమెంట్ నియోజకవర్గాలలోని శక్తి కేంద్రాలు మరియు పోలింగ్ బూత్ అధ్యక్షులతో మొట్టమొదటిసారిగా విశాఖపట్నం విచ్చేస్తున్న జాతీయ అధ్యక్షులు అమిత్‌షాతో జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 24వ తేదీన మహిళా మోర్చా ఆధ్వర్యంలో నగరంలోని అన్ని వార్డులలో బీజేపీ పథకాల ద్వారా లబ్ది పొందిన వారి ఇళ్ల ముందు కమలజ్యోతి వెలిగించే కార్యక్రమం జరపడం. ఫిబ్రవరి 12వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు అన్ని వార్డులలో నా ఇల్లు బీజేపీ ఇల్లు అనే కార్య క్రమం జరుగుతుందన్నారు. మార్చి 2వ తేదీన దేశంలో అన్ని నియోజకవర్గాలలో ఒకేసారి నియోజకవర్గానికి వెయ్యి మందితో స్కూటర్ ర్యాలీ నిర్వహించాలని నిర్ణ యించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి జి రవీంద్రరాజు, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పీవీ చలపతిరావు, రాష్ట్ర కార్యదర్శి విశా ఖపట్నం పార్లమెంట్ కన్వీనర్ సాగి కాశీ విశ్వనాథరాజు, శ్రీకాకుళం ఇంచార్జి ఎస్‌వీఎస్ ప్రకాష్‌రెడ్డి, విశాఖ జిల్లా ప్రభారీ చిట్టిబాబు, పులుసు జనార్ధన్, అధికార ప్రతినిధి బుద్ధ చంద్రశేఖర్, కె సుహాసిని ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీవీ నారాయణరావు, నగర ప్రధాన కార్యదర్శి ఎ కేశవకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన యూటీఎఫ్ నాయకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ కె.భాస్కర్‌ను యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్



నాయకులు తమ సమస్యలను కల్టెకర్‌కు విన్నవించుకున్నారు. దానిలో ప్రధానంగా పాయకరావుపేట మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 14.5% హెచ్‌ఆర్ఎ ప్రకటించినప్పటికీ ఇంతవరకు అమలు కాలేదని తెలియజేసారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్‌ను కలిసినవారిలో జిల్లా అధ్యక్షులు ఎండి జాకీర్ ఆలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. చిన్నబ్బాయ్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీలక్ష్మి, సీనియర్‌నాయకులు సుభాషిణి, పాయకరావుపేట మండల సీనియర్ నాయకులు కృష్ణంరాజు, జివిగోపాల్, మండల అధ్యక్షులు కె.శ్రీరామ చంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి సిహెచ్,వరప్రసాద్, మండల నాయకులు ఎం.సత్య మహేష్ తదితరులున్నారు.

రిపబ్లిక్ డే సందర్భంగా 'అంతరిక్షం' చలన చిత్ర ప్రదర్శన

విఎంఆర్‌డిఏ కమిషనర్ బసంత్ కుమార్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వీఎంఆర్‌డిఏ ఆధ్వర్యంలో రిపబ్లిక్‌డే సందర్భంగా ఈ శనివారం అంతరిక్షం చలన చిత్రాన్ని విఎంఆర్‌డిఏ బాలల ప్రాంగణంలో ప్రదర్శించనున్నట్లు కమిషనర్ బసంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఘాజి ఫేమ్ సంకల్పరెడ్డి దర్శకత్వం వహించిన ఈ ఉచిత చలన చిత్ర ప్రదర్శన శనివారం సాయంత్రం 5.30 గంటలకు ఉంటుందని, అందరూ ఆహ్వానితులేనని, పిల్లలతో కలసి పెద్దలు కూడా హాజరు కావచ్చునని కమిషనర్ బసంత్ కుమార్ కోరారు. ఈ చిత్ర ప్రదర్శనకు చిత్ర దర్శకులు సంకల్ప్‌రెడ్డి కూడా విచ్చేస్తున్నారని, విద్యార్థులతో ఆయన మాట్లాడ తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ ప్రకటన ద్వారా కోరారు.

జాతీయ గీతానికి 69 ఏళ్లు

ఉపగ్రహ ప్రయోగంపై అవగాహన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశ్వకవి రవీంద్రనాథ్ ఠాకూర్ దేశప్రజలకు అందించిన జాతీయ గీతం 69 సంవత్సరాలు పూర్తి చేసుకుందని సిఐఎ సెంటర్ డైరెక్టర్ వై రామన్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపగ్రహ ప్రయోగంపైన, జాతీయ గీతంపట్ల ఎస్వీఎల్‌టి స్కూల్, కీర్తి స్కూల్ సుందర్‌నగర్, లిటిల్ కిడ్స్ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో టెక్నాలజిస్ట్ ఎస్ గణేష్, స్పేస్‌సైన్స్ నిపుణులు రమణమూర్తి పిఎస్‌ఎల్‌వీ, సి-44 ఉపగ్రహ ప్రయోగంపై వివిధ అంశాలను తేటతెల్లం చేశారు.



అనంతరం కీర్తి స్కూల్ ప్రిన్సిపాల్ జాతీయ గీతాన్ని ఆలపించిన విధానాన్ని, విశిష్ఠతను తెలియజేసారు. లిటిల్ కిడ్స్ విద్యార్థులు ఆలపించిన జాతీయగీతం పలువురు ప్రశంసలు అందుకుంది.

శాంతియుత జీవనాన్ని అలవరచుకోవాలి

వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సమాజంలో ప్రతీ వ్యక్తి శాంతియుత జీవనాన్ని అలవరచుకోవాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. గురువారం సాయంత్రం తన కార్యాలయంలో క్రోధ రహిత జీవనం పుస్తకాన్ని ఆయన రచించారు. అమెరకా దేశానికి చెందిన డీన్ వేన్ లూవెన్ ఆంగ్లంలో రచించిన లైఫ్ విత్‌ఔట్ ఏంగర్ పుస్తకం తెలుగు అనువాదనం 'క్రోధ రహిత జీవనం'ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోపం, క్రోధం కలగకుండా మనస్సును నిగ్రహించుకోవడం అవసరమన్నారు. తద్వారా ఆనందమయ, ఆరోగ్యకర జీవనాన్ని సాగించడం సాధ్యపడుతుంద న్నారు. తెలుగు అనువాద పుస్తకాన్ని పి.కౌసల్య దేవి, డాక్టర్ కె.శాంతి, క్రిష్ణవీర్ అభిషేక్ చల్లా, ఏ.సాయి బాల, నిఖిత చల్లపిల్లి, బి.వి.కె చైతన్యను సంయుక్తంగా రచించారు. రచయితలను వీసీ నాగేశ్వర రావు అభినందించారు. ఆంగ్ల పుస్తక రచయిత డీన్ వేన్ లూవెన్‌ను ఈ సందర్భంగా వీసీ నాగేశ్వర రావు సత్కరించారు. వర్సిటీని సందర్శించడం పట్ల హర్షం ప్రకటించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్వేగాలను నియంత్రించాలి....

ఉద్వేగాలను నియంత్రించుకుంటూ కోపాన్ని దరిచేరనివ్వకుండా జీవనం సాగించాలని అమెరికాకు చెందిన సైకాలజీ నిపుణుడు డీన్ వేన్ లూవెన్ అన్నారు. గురువారం ఉదయం ఏయూ సైకాలజీ విభాగంలో కోపం లేకుండా జీవించడం అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కోపాన్ని నియంత్రించే విధానాలు, కోపాన్ని త్యజించడం కలిగే మానసిక ఆనందం, అనుభూతులను వివరించారు. విద్యార్థులు ముఖ్యమంగా కోపాన్ని వదిలేని జీవించడం అలవరచుకునే విధానాలను వివరించారు. కార్యక్ర మంలో విభాగ ఆచార్యులు ఎం.వి.ఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సందేహాలకు డీన్ వేన్ లూవెన్ నివృత్తి చేశారు.

ఘనంగా "జాతీయ బాలిక దినోత్సవం"



శ్రీహరిపురం, న్యూస్‌లీడర్: జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో గ్రామ స్వరాజ్య సమితి, మహిత, ప్లాన్ ఇండియా వారి సంయుక్త అద్వర్యంలో "జాతీయ బాలిక దినోత్సవం" నిర్వహించారు. సమాజంలో బాలికల స్థితి గతులను మెరుగు పరచి వారికి ఉన్నత మైన జీవన ప్రమాణాలు కల్పించడమే ఈ దినోత్సవం నిర్వాహణ ముఖ్య వుద్దేశ్యం అని వక్తలు తెలిపారు. బాలికలకు పూర్తి సామర్థ్యం భద్రత మరియు అనుకూలమైన వాతావరణం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని హెడ్మాస్టర్ ఆర్.వి.వి.ఎస్.నాగభూషణం చెప్పారు. సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ఎన్. ఎస్. ఎస్. ప్రాజెక్ట్ కన్వీనర్ శ్రీమతి అనసూయ గారు ఆడ పిల్లల్లో విద్యా వికాసం, పోషకాహారం మరియు వైద్య పరమైన సంరక్షణ గురించి అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ స్వరాజ్య సమితి ప్రతినిధులు శంకర్, తిరుమల, ఉపాధ్యాయునులు పాల్గొన్నారు

అమ్మవారికి ప్రత్యేక పూజలు



మల్కాపురం, న్యూస్‌లీడర్:

మల్కాపురం జీవీఎంసి 49 వార్డు చింతలలోవలో జెర్రి పోతుల నూకరాజు జ్ఞాపకార్థంగా మరిడిమాంబ అమ్మ వారి పరస సందర్భంగా ముఖ్య అతిథిగా వైస్సార్‌సీపీ విశాఖ పార్లమెంటు సమన్వయకర్త ఎంవివి సత్యానార యణ నగర వైస్సార్‌సీపీ అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకొన్ని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 46, 47 వార్డు వైస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ దాడి సత్యనారయణ, 45 వార్డు వైస్సార్‌సీపీ అధ్యక్షడు గుండ్రపు నాగేశ్వరరావు, వైస్సా ర్‌సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు బద్రినాథ్, పశ్చిమ నియోజకవర్గ యూత్ ఇన్‌చార్జ్ గెదల రమణ, వైస్సార్ సీపీ సీనియర్ నాయకులు పిల్లా అనంతకుమార్, వైస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అమ్మవారిని దర్శించుకున్నారు.

అమ్మవారిని దర్శించుకున్న గణబాబు

మల్కాపురం జీవీఎంసి 49 వార్డు చింతలలోవ జెర్రిపోతుల నూకరాజు జ్ఞాపకార్థంగా నిర్వహించుతున్న పరస సందర్భంగా అమ్మవారిని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి గణబాబు దర్శించుకొన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రోడ్డు పనులు వేగవంతం చేయండి: జిల్లా కలెక్టర్ కె ధనుంజయరెడ్డి



సీతంపేట, న్యూస్‌లీడర్: ఐటిడిఏ పరిధిలో గల గిరిజన గ్రామాల్లో చేపడుతున్న రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి అన్నారు. అయన ఐటిడిఏ శంకరన్ సమావేశ మందిరంలో అన్ని శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత వరకు రోడ్డు సౌకర్యం లేని 124 గిరిజన గ్రామాలు చేపడుతున్న రోడ్లు, మరమ్మత్తులు అయిన 88రోడ్లును పిబ్రవరి10 తేదీ నాటికి ఎట్టిపరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని ఆదేశించారు. నిధుల సమస్య ఎక్కడాలేదని, రోడ్డు పనులు మధ్యలో ఆపి వేయరాదని, త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్‌శాఖ ద్వారా చేపడుతున్న రోడ్డు పనులను వేగవంతం చేయాలని కోరారు. త్రాగునీటికి సంబంధించి ఈ ఏడాది ఏ గ్రామానికి వేసవిలో సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి గ్రామానికి త్రాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈసమావేశంలో పలువురు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

దిక్సుచి కార్యక్రమం గిరిజన విద్యార్థులకు వరం

దిక్సుచి కార్యక్రమం గిరిజన విద్యార్థులకు వరం అని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి అన్నారు. సీతంపేట మండలం పూతిక వలస ఆశ్రమ పాఠశాలలో ఐటిడిఏ పిఓ ఎల్.శివశంకర్‌తో కలిసి దిక్సుచి కార్య క్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాటా ్లడుతూ 10వతరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల మధ్యలో డ్రాప్‌ఔట్ అవుతూ జీవితం దుర్భరంగా చేసుకు ంటున్నారని, అలా జరగకుండా పాఠ శాల విద్యార్థులుకే ఏమి చదువు చదివితే మంచి ప్రాధా న్యత ఉంటుంది అనేది అవగాహన కలిగిన యువతగా తయారు అవుతారన్నారు. ఈకార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

కొబ్బరి పీచు పరిశ్రమతో రూ.100 కోట్ల ఉత్పత్తులు

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్:

దక్షిణాది రాష్ట్రాల్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో కొబ్బరి పీచు పరిశ్రమల ద్వారా ఇప్పటివరకు రూ.2,536 కోట్లు ఉత్పత్తులు తయారుచేసి విక్రయాలు చేపట్టాం. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే రూ.100 కోట్లు విలువైన ఉత్పత్తులు తయారుచేశామని కొబ్బరి పీచు పరిశ్రమల రీజనల్ కార్యాలయం రాజమహేంద్రవరం శాఖ క్షేత్రస్థాయి అధికారి కె.భీమరాజు తెలిపారు. శుక్రవారం లావేరు మండలంలో లావేటిపాలెం గ్రామంలో శ్రీలక్ష్మి కొబ్బరి పీచు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 550 చిన్న, మధ్యతరహా కొబ్బరి పీచు పరిశ్రమలు ఉన్నాయన్నారు. దీంతోపాటు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉపాధి కల్పనే ధ్యేయంగా పరిశ్రమ ఏర్పాటుకు యూనిట్ విలువలో 35శాతం రాయితీ కల్పిస్తామన్నారు. యూనిట్ ఏర్పాటుకు ముందుకొచ్చిన మహిళలకు రూ.25 లక్షల నుంచి రూ.10కోట్లు వరకు రుణసౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ యూనిట్లలో 25 రాయితీ కల్పిస్తామన్నారు. గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా పీచు పరిశ్రమలో వివిధరకాలు ఉత్పత్తుల తయారీపై రాజమహేంద్రవరంలో శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ 6 నెలలు, 2 నెలల ఉంటుందని వివరించారు. శిక్షణలోభాగంగా నెలకు రూ.3వేలు గౌరవభ ృతి కల్పిస్తామన్నారు. పీచు పరిశ్రమలో పనిచేస్తున్న మహిళలకు జీవిత బీమా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 4వేల మందికి శిక్షణలు ఇచ్చామన్నారు. తొలుత ఎచ్చెర్ల వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ ఇనపకుర్తి తోటయ్యదొర మాట్లాడుతూ మహిళలు ఇంటివద్దనే చిన్నపాటి కుటీర పరిశ్రమ ఏర్పాటుచేసుకొని తమ కాళ్లపై తాము నిలబడేలా పరిశ్రమలు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. అనంతరం పీచు పరిశ్రమలో ఉత్పత్తుల తయారీలో శిక్షణ పొందిన 20 మంది మహిళలకు ధ్రువపత్రాలు అందించారు. లావేటిపాలెం పీచు పరిశ్రమ అధ్యక్షులు ఇనపకుర్తి మహేష్, మహిళలు లక్ష్మి, దుర్గాశాంతి పాల్గొన్నారు.





జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమ ర్యాలీలో పాల్గొన్న పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ లక్ష్మి, తహసిల్దార్ అజు రఫీజాన్ తదితర అధికారులు, కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు.
-న్యూస్‌లీడర్ పార్వతీపురం

వంగవీటి రాధా చేసిన వ్యాఖ్యలపై జగన్ స్పందించాలి

కలిశెట్టి అప్పలనాయుడు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: వైకాపాలో తానే సర్వస్వం, తాను చెప్పిందే వేదం అనేలా జగన్ ప్రవర్తిస్తున్నారంటూ వంగవీటి రాధా చేసిన వ్యాఖ్యలపై జగన్ స్పందించాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా జగన్ ప్రవర్తించారంటూ రాధా చేసిన వ్యాఖ్యలు చాలా తీవ్రమైనవని తెలిపారు. వైకాపాని వీడుతున్నట్లు ప్రకటించిన సమయంలో రాధా చేసిన కీలక వ్యాఖ్యలపై జగన్ వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. కాపు సామాజిక వర్గంలో చాలా కీలకమైన వంగవీటి రాధా వంటి నేతకే గౌరవం ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ఇదేనా జగన్ కాపు సామాజిక వర్గానికి ఇచ్చే మర్యాద అని కలిశెట్టి ప్రశ్నించారు. వైకాపాలో కీలకంగా ఉన్న నేతలే తమను అవమానించేలా ప్రవర్తిస్తున్నారంటూ ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండడం ఆ పార్టీ దివాలా తీరుకు నిదర్శనమని అన్నారు. వైకాపాకు అత్యంత సన్నిహితంగా ఉండే సూపర్ స్టార్ కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరి రావు కూడా జగన్ తీరు నచ్చకే ఆ పార్టీకి దూరమయ్యారని కలిశెట్టి వివరించారు. ఒకానొక సమయంలో జగన్ కు అన్నీ తానై చక్కబెట్టిన ఆదిశేషగిరిరావు వంటి నేతలు ఆ పార్టీకి దూరంగా జరగడంతోనే వైకాపా దివాలా ప్రారంభమైందని చెప్పారు. వ్యక్తుల పట్ల, వ్యవస్థల పట్ల జగన్ కు సరైర గౌరవం లేదు అనడానికి వరుసగా ఆ పార్టీని వీడుతున్న నేతల ఉదంతాలే చెబుతున్నాయని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా జగన్ తన వ్యవహార శైలితో అటు ప్రజల్లోనూ, తన సొంత పార్టీలోనూ నమ్మకాన్ని కోల్పోయారని వివరించారు. ప్రతి క్షణం అధికార యావే తప్ప, ప్రజా సేవ లేదనేది ప్రజలకు కూడా పూర్తిగా అర్ధం అయ్యిందని కలిశెట్టి వివరించారు.

బీజేపీ ప్రచార రథం ప్రారంభం




శ్రీకాకుళం, న్యూస్‌లీడర్: బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను జిల్లాలో ప్రచారం చేయడానికి, రాష్ట్ర పార్టీ పంపించిన ప్రచార రథాన్ని ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయం నుండి శ్రీకాకుళం అసెంబ్లీ కన్వీనర్ చల్లా వెంకటేశ్వర రావు అధ్వర్యంలో శ్రీకాకుళం అసెంబ్లీ పరిధిలో తిరగడానికి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కోటగిరి నారాయణ రావు, బిజెపి రాష్ట్ర మజ్దూర్ సెల్ కన్వీనర్ ఎంబిజి నాయుడు, బిజెపి రాష్ట్ర పంచాయత్ రాజ్ సెల్ కన్వీనర్ రొక్కం సూర్యప్రకాశరావులు జెండా ఊపి ప్రారంభించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం, మన రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను, ఏర్పాటు చేసిన వివిధ సంస్థలను, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్ళి, బిజెపి అభ్యర్థి గెలుపుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోటగిరి నారాయణ రావు, అసెంబ్లీ కన్వీనర్ చల్లా వెంకటేశ్వరరావు, ఇంఛార్జ్ ఎంబిజి నాయుడు, రొక్కం సూర్యప్రకాశరావు, బత్తుల పవన్ సాయి, పండి యోగేశ్వరరావు, కోరాడ నారాయణ రావు, ఎస్.వి. రమణ మూర్తి, దయాసాగర్, ఆరంగి తిరుపతి రావు, మజ్జి వెంకట రావు, నూకల రోహిత్, కలగ అప్పారావు, తమ్మినేని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

దేవుడి మాన్యంతో రియల్‌ఎస్టేట్ వ్యాపారం

టీడీపీ ఎన్నికల పాల్గొనే అర్హత కోల్పోయిందని ఈసీకి లేఖ

ఫోరం ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ నార్త్ ఆంధ్రా విమర్శ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :

2014 ఎన్నికల తర్వాత అధికారం చేపట్టిన తెలుగుదేశంపార్టీ విశాఖలో జూన్12న నిర్వహించిన మొదటి క్యాబినెట్ సమావేశంలో పంచగ్రామాల భూసమస్యను ఎన్నికల హామీకి అనుగుణంగా 100రోజుల్లో పరిష్కరిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారని ఫోరం ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ నార్త్ ఆంధ్రా పేర్కొంది. ఇప్పటికి నాలుగున్నరేళ్ల కాలం గడిచిపోయినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు సరికదా కోర్టు కేసుల్లో ఉందని సాకులు చెబుతోంది. విశేష రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రికి ఇటువంటి చిన్నచిన్న సమస్యల పరిష్కారం తెలియదా అని సందేహం కలుగుతోంది. సింహాచల దేవస్థానానికి ఇదే ప్రభుత్వం 1996, 97లో రైత్వారీ పట్టాలు చెల్లవని విశాఖ ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సిసిఎల్ఏలు రిపోర్టుల్లో పేర్కొన్నారు. జూలై 17న హైకోర్టు 44 కేసులపై ఒక తీర్పునిస్తూ ఈ భూములపై సమగ్ర విచారణ జరపమని, దేవస్థానంతో సహా ఎవరిదగ్గరున్న ఆధారాలు సంబంధిత అధికారి సమర్పించమని తుది తీర్పు వెలువడేవరకు యధాస్థితి కొనసాగించాలని పేర్కొంది.అప్పన్న భూముల పేరు చెప్పి రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగ సాగుతోంది. నిర్మాణాలకు గానీ రిపేర్లకు గానీ అను మతులు లేవు. ప్రజలను మోసం చేస్తూ కోర్టుధిక్కార నేరానికి ఒడికడు తోంది. ప్రభుత్వం తక్షణమే అధికారుల రిపోర్టులకు అనుగుణంగా 1996 పట్టాలు రద్దుచేయాలని, హైకోర్టు ఉత్తర్వులప్రకారం ఇరు పక్షాలకు న్యాయం చేయాలని, ఇళ్ల నిర్మాణాలకు, క్రమ విక్రయాలకు అనుమతించాలని, 275 సర్వే నెంబర్‌లో పట్టాలు ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ 48 గంటల నిరాహారదీక్షను సింహాచలంలో శనివారం ఉదయం 10 నుంచి 28వతేదీ ఉదయం 10 గంటలవరకు చేయనున్నామని ప్రదాన కార్యదర్శి ఎఅజశర్మ, కోశాధికారి బిబి గణేష్ తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చని టీడీపీ పార్టీని(విశాఖ తూర్పు, పశ్చిమ, ఉత్తర, పెందుర్తి, భీమిలి) రెండు పార్లమెంటరీ (విశాఖ, అనకాపల్లి) నియోజకవర్గాల్లో 2019 ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత ప్రకటించాలని ఎలక్షన్ కమిషన్‌ను కోరుతున్నారు.


ఎలగెలగా..!!

పవన్ డైలమాలో



జనసేన పార్టీలోకి వెళ్తే ప్రజలకు సేవచేయాలి తప్ప, అవినీతికి పాల్పడి డబ్బు సంపాదించే అవకాశం లేకపోవడంతో కొంతమంది నాయ కులు మన పార్టీలోకి రావడంలేదు. జనసేన పార్టీకి ఉన్న యువ శక్తి, మహిళా శక్తిని రాజకీయ శక్తిగా గుర్తించడానికి మిగిలిన పార్టీ నాయ కులు ఇష్టపడటంలేదు"పవన్ లేటెస్ట్ స్టేట్ మెంట్ ఇది. ప్రజారాజ్యం పెట్టినప్పుడు కూడా ఇంతకంటే ఎక్కువే మాట్లాడారు మెగా సోదరులు. అవినీతి, అక్రమాలు లేకుండా సామాజిక న్యాయం అంటూ ఊదరగొట్టారు. తీరా పార్టీ పెట్టినోళ్లే కాంగ్రెస్ కు అమ్ముడు పోవడంతో మిగిలిన నాయకులతో సహా, జనం కూడా చీదరించుకున్నారు. మరి జనసేన అలాంటి పార్టీ కాదని అంటున్న పవన్ కల్యాణ్ ని ప్రజలు, నేతలు ఎలా నమ్మాలి?వలసలు లేవని అసహనంలో ఉన్న పవన్ కల్యాణ్ ని, ఉన్న నేతలు కూడా చేజారిపోతారనే భయం వెంటాడుతోంది. "జనసేన పార్టీలోని నాయకులు పగలు పవన్ కల్యాణ్ తో, రాత్రి వేరే పార్టీతో ఉంటే తెలియదని అనుకోకండి, మమ్మల్ని, మా నమ్మకాన్ని పెట్టుబడిగా పెట్టి రాజకీయాల్లో ఎదుగుదాం అంటే చూస్తూ ఊరుకోం" అంటూ తనచుట్టూ ఉన్నవాళ్లని కూడా హెచ్చరించారు జనసేనాని.పవన్ లో పెరిగిపోతున్న అభద్రతా భావానికి ఇంతకంటే ఉదాహరణ ఇంకేం కావాలి. ఓవైపు పేరున్న నాయకులు రావట్లేదు, మరోవైపు ఉన్నవాళ్లు పక్కచూపులు చూస్తున్నారు. టీడీపీ తనతో కలసి రావాలంటూ గాలమేస్తోంది, సర్వేలు వైసీపీ జోరుకి అద్దం పడుతున్నాయి. వీటన్నిటితో పవన్ కల్యాణ్ డైలమాలో పడ్డాడని ఆయన సన్నిహితులే అంటున్నారు.

రాధా వస్తే 'కమ్మ'గా లేదే



తెలుగుదేశం పార్టీపై కమ్మవాళ్లకు ఉన్న మమకారం, తెలుగుదేశం పార్టీని వాళ్లు ఓన్ చేసుకునే తీరు.. ఇవేవీ కొత్తగా వివరించనక్కర్లేదు తెలుగు జనాలకు. ప్రత్యేకించి విజయవాడ- గుంటూరు ప్రాంతం లెక్కలు మరీ తీవ్రం. తెలుగుదేశం పార్టీ కేవలం కమ్మవాళ్ల ప్రయోజనాల కోసమే పనిచేయాలి, తెలుగుదేశం కమ్మ వాళ్లనే ఉద్ధరించాలి, తెలుగుదేశం అధికారంలో ఉందంటే.. రాష్ట్రంలో కమ్మవాళ్ల రాజ్యం నడుస్తున్నట్టే అనే ఫీలింగ్ పెట్టేసుకుంటారు అక్కడి జనాలు. గత నాలుగున్నరేళ్లుగా ఇదే ఫీలింగ్స్ తో కొనసాగుతూ ఉన్నారు.ఇలాంటి క్రమంలో వంగవీటి రాధా తెలుగుదేశం పార్టీలోకి చేరే ప్రయత్నంలో ఉండటాన్ని కమ్మవాళ్లు ఆక్షేపిస్తున్నారు. వంగవీటి అవసరం టీడీపీకి ఏమొచ్చిందని, అతడికి ఎందుకు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చి మరీ చేర్చుకుంటున్నారంటూ వీళ్లు మండిపడుతున్నారు.ఇప్పటికే సోషల్ మీడియాలో అందుకు సంబంధించిన పోస్టులు కనిపిస్తున్నాయి. అంతే కాదట.. వంగవీటి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్న నేపథ్యంలో దేవినేని అవినాష్ టీడీపీ వీడనున్నాడనే మాట కూడా వినిపిస్తోంది. అసలే టీడీపీలో పెద్దగా ప్రాధాన్యత దక్కక ఇబ్బంది పడుతున్నాడు దేవినేని అవినాష్. ఈ క్రమంలో ఇప్పుడు వంగవీటి వచ్చి చేరడంతో.. అతడు పక్కచూపులు చూస్తున్నాడని వార్తలు వస్తున్నాయి!

పొత్తు లేదా? చంపేసేరు



తెలుగుదేశంతో కాంగ్రెస్ పార్టీకి పొత్తు ఉంటుంది... ఆ పొత్తుతో తాము పోటీచేస్తే.. తమ సీట్లలో పోరాడొచ్చు అని కొంతమంది కాంగ్రెస్ లీడర్లు అనుకున్నారు. అ యితే పొత్తులేదని తేలిపోయాకా.. ఇప్పుడు వీళ్లు పక్క చూపులు చూస్తున్నారు. రానున్న పక్షం రోజుల్లోనే ఏపీ లో కాంగ్రెస్ పార్టీ చాలావరకూ ఖాళీ అయిపోతుందని సమాచారం. ముందుగా టీడీపీతో పొత్తు విషయంలో బాగా ఆశలు పెట్టుకున్న కర్నూలు మాజీ ఎంపీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి తెలుగుదేశంలోకే జంప్ అయి పోతున్నట్టుగా తెలుస్తోంది.కోట్లను చేర్చుకోవడానికి టీడీపీ చాన్నాళ్లుగా తహతహలాడుతూ వస్తోంది. అయితే కాంగ్రెస్ లో ఉన్నత పదవులు పొందిన కోట్ల కుటుంబం పార్టీ మారితే పరువు పోతుందన్నట్టుగా ఇన్నా ళ్లూ కామ్‌గా ఉండింది. చివరి ఆశగా వీరు పొత్తు ఉంటుంది, కర్నూలు ఎంపీ టికెట్ దక్కుతుందని అని ఆశించారు. చివరకు పొత్తు ఆశలు లేకుండా పోవడంతో.. కోట్ల కుటుంబం తెలుగుదేశంలోకి చేరనుందనే మాట వినిపిస్తోంది.



'బంగారం' లాంటి దోపిడీ

- '80:20 బంగారం ఎగ్జిమ్ పథకం' పేరుతో దోచేశారు
- ఖజానాకు రూ.2.65 లక్షల కోట్ల మేర భారీ నష్టం
- లబ్ధిదారుల్లో అంబానీ, అదానీ, అమిత్ షా వర్గీయులు
- పార్లమెంటరీ కమిటీ విచారణలో నమ్మలేని వాస్తవాలు

(ప్రత్యేక ప్రతినిధి)

ఆర్థిక వ్యవస్థలోని బలహీనతలను ఆసరాగా చేసుకొని విధాన కర్తలు, నాయకులు, వ్యాపారవేత్తలు దేశాన్ని గరిష్ట స్థాయిల్లో దోచేస్తున్నారు. కొత్త పాలసీల పేరుతో తమకు అనుకూలంగా విధానాలను రూపొందించుకొని.. వాటిని అమలులోకి తీసుకొచ్చుకొంటున్న నాయకులు, వ్యాపారవేత్తలు లక్షల కోట్లను అక్రమంగా పోగేసుకుంటున్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన '80:20 బంగారం ఎగుమతి-దిగుమతి పథక'మే. 2013 తొలి అర్ధభాగంలో డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ భారీగా క్షీణిస్తూ వచ్చింది.. ఈ నేపథ్యంలో దేశీయంగా విదేశీ మారకపు విలువలు భారీగా కరిగిపోవడం మొదలైంది. బంగారం దిగుమతులకు ఎక్కువ మొత్తంలో విదేశీ మారకపు విలువను వెచ్చించాల్సి వస్తుండడంతో దీనిని నిలువరించేందుకుగాను సర్కారు బంగారం దిగుమతులను నియంత్రించాలని నిర్ణయించింది. దేశీయంగా కరెంటు ఖాతా లోటు కూడా ఆందోళనకర స్థాయికి పెరుగుతుండడం, ఎక్కువ మొత్తంలో ప్రజలు తమ పొదుపు సొమ్మును బ్యాంకు ఖాతాలకు కాకుండా బంగారంపై పెట్టుబడికి మళ్లిస్తుండడంతో బంగారపు దిగుమతులను నియంత్రించాలని సర్కారు నిర్ణయించింది. దీని వల్ల అధిక మొత్తంలో విదేశీ మారక ద్రవ్యం దేశం దాటిపోకుండా ఉండడంతో పాటు రూపాయి విలువ బలోపేతం కాగలదని అప్పటి ప్రభుత్వం పెద్దలు లెక్కలు కట్టారు. సరిగ్గా ఇక్కడే బులియనీర్లు అంతా కలిసి లాబీయింగ్ జరిపి కుట్రపూరితంగా విధానకర్తల అండతో 80:20 బంగారం ఎగుమతి దిగుమతి పథకాన్ని ప్రభుత్వానికి సూచించారు. 22 జులై, 2013లో బంగారం దిగుమతుల కట్టడికి '80:20 బంగారం ఎగుమతి-దిగుమతి పథకం' అమలులోకి వచ్చింది.

ఈ పథకం ప్రకారం ఒక వ్యాపారి గానీ వ్యాపార సంస్థగానీ పసిడిని చేసుకొంటే అందులో 80% బంగారాన్ని దేశీయంగా విక్రయించడంతో పాటు.. 20% గోల్డ్‌ను తిరిగి విలువ జోడింపుతో విదేశాలకు ఎగుమతి చేయాల్సి ఉంటుంది. ఈ 20% ఎగుమతులకు సంబంధించిన సాక్ష్యాధార పత్రాలను సమర్పిస్తేనే.. ఆ వ్యాపారి తదుపరి కన్‌సైన్ మెంట్ ద్వారా మరో విడుతగా బంగారంను దిగుమతి చేసుకొనేందుకు వీలు కల్పిస్తారు.

మోడీ హయాంలో తారాస్థాయికి..

ఆర్థికశాఖలో అందుబాటులో ఉన్న సమాచారం మేరకు పథకం అమలులోకి వచ్చిన జులై 23, 2013 నుంచి డిసెంబరు 31, వరకు 90 టన్నుల బంగారం దిగుమతి జరిగితే.. ఆ తదుపరి ఐదు నెలల కాలంలో దేశీయంగా (మే మాసం వరకు) 202 టన్నుల గోల్డ్ దిగుమతులు జరిగాయి. ఇక మోడీ సర్కారు వచ్చాక నిబంధనలు సడలించి ప్రముఖ ఎగమతి సంస్థలు కూడా కొన్ని పరిమితులకు లోబడి బంగారం దిగుమతులు చేసుకోవచ్చంటూ అనుమతులు ఇవ్వడంతో ప్రయివేటు సంస్థలు విచ్చలవిడిగా తమ వద్ద ఉన్న నల్లధనంతో.. టన్నుల కొద్ది బంగారాన్ని దిగమతి చేసుకున్నాయి. దీంతో మే, 2014 నుంచి నవంబరు మధ్య కాలంలో దేశంలో రికార్డు స్థాయిలో దాదాపు 667 టన్నుల బంగారం దిగమతులు జరిగాయి.

పథకంలోని లోపాలే ఆసరాగా దోపిడీ..

మోడీ సర్కారు అధికారంలో వచ్చిన తరువాత 2014లో ప్రముఖ ఎగుమతి సంస్థలు కూడా కొన్ని పరిమితులకు లోబడి బంగారం దిగుమతులు చేసుకోవచ్చంటూ నిబంధనలను సడలించింది. దీంతో ప్రయివేటు సంస్థలు విచ్చలవిడిగా తమ వద్ద ఉన్న నల్లధనాన్ని వినియోగించుకొని టన్నుల కొద్ది బంగారాన్ని దిగమతి చేసుకున్నాయి. చాలా మంది దీనిని బ్లాక్‌మనీని వైట్‌గా మార్చు కొనేందుకు ఒక చక్కటి అవకాశంగా వినియోగించు కొని బంగారం దిగుమతులు జరిపారు. పరిస్థితి ఎంత దారుణంగా మారిందంటే బంగారం దిగమతి చేసు కున్న 24 గంటల లోపే ఎలాంటి విలువ జోడింపులు లేకుండానే, నకిలీ ఇన్వాయిస్‌లను సృష్టించి బంగారం మళ్లీ ఎగుమతి చేయడం డబ్బులు వెనుకేసుకోవడం ప్రారంభమైంది. కేవలం కాగితాల్లోనే ఎగుమతులు దిగుమతులను చూపుతూ సంస్థలు బ్యాంకుల నుంచి వేల కోట్ల రుణాలను పొందాయి. వాటిని ఉపయోగించి బంగారం దిగుమతుల చేసుకోవడం వాటిని ఎగుమతి చేసినట్టుగా చూపడం.. వీటి ద్వారా గరిష్టంగా లబ్ది పొందడం సాగింది. నిబంధలను అపహాస్యం చేస్తూ సాగిన ఈ ప్రక్రియ ద్వారా దేశ ఖజానాకు దాదాపు రూ. 2,65,000 కోట్ల (35 బిలియన్ డాలర్ల) మేర నష్టం జరిగినట్టుగా విశ్లేషణలు చెబుతున్నాయి.

తీవ్రంగా పరిగణించిన కాగ్..

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) 2016లో '80:20 బంగారం ఎగుమతులు పథకం'లో లోపాలను తొలిసారి బయటి ప్రపంచానికి ఎత్తిచూపింది. ఇందులో లోపాలను, పారదర్శకత లోపాలను వెల్లడిస్తూ ప్రభుత్వాల పని తీరును తప్పుబట్టింది. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన నిబంధనల మూలంగా పెద్దగా దేశానికి ప్రయోజనం కలగలేదని.. అయితే రత్నాభరణాల వ్యాపారుల లావాదేవీలలో మాత్రం రికార్డు స్థాయి లావాదేవీలు నమోదు అయినట్టుగా కాగ్ తెలిపింది.

అంబానీ నుంచి అమిత్‌షా వరకు..

వివాదాస్పదంగా మారిన '80:20 బంగారం ఎగుమతి-దిగుమతి పథకం'లోని కుట్ర కోణాన్ని, నష్టాన్ని అంచనా వేసేందుకు మూలాలను పరిశీలిస్తున్న పార్లమెంటరీ ప్యానెల్ విశ్లేషణలో ఈ మోసానికి సంబంధించి ఆశ్చర్యకరమైన వివరాలు వెలుగులోకి వస్తున్నట్టుగా తెలుస్తోంది.

ఈ పథకాన్ని వాడుకొని దేశంలోని అతిపెద్ద కార్పొరేట్ దిగ్గజం రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీతో పాటు అదానీ వర్గీయుల, బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా వర్గీయులు, గీతాంజలీ జ్యువెల్లర్స్ అధినేత చోక్సీ, విన్‌సమ్ డైమండ్స్ ప్రమోటర్ అదానీల దగ్గర బంధువు జితిన్ మెహతాలతో పాటు ఎస్.కె. జిందాల్‌కు చెందిన జిందాల్ డైకెమ్, ఎడిల్‌విజ్ కమోడిటీస్, ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ రిఫైనరీ సంస్థ రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్, ఎండీ ఓవర్‌సీస్, కనక్ ఎక్స్‌పోర్ట్స్, రిద్దీసిద్దీ బులియన్ ఎక్స్‌పోర్ట్స్ అత్యధికంగా బంగారాన్ని దిగుమతి చేసుకున్నట్టుగా తెలుస్తోంది. అమిత్‌షా కుమారుడు జై అమిత్‌షాతో దగ్గరి సంబంధం కలిగిన కుందన్ రైస్ మిల్స్, కంద్‌వాలా ఎంటర్‌ప్రైజెస్ ప్రమోటింగ్ సభ్యులతో పాటు దేశంలో అత్యంత శక్తిమంతులు, సంపన్నులుగా చెలామణి అవుతున్న వారి పేర్లు ఇందులో వినిపిస్తున్నాయి.

హిందూ కార్డ్‌తోనే బీజేపీకి చెక్



న్యూఢిల్లీ : ప్రియాంక గాంధీని పార్టీలోకి తీసుకు వచ్చి యూపీ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ ఇక బీజేపీ హవాకు చెక్ పెట్టేందుకు సన్నద్ధమవుతున్నారు. హిందూ కార్డ్‌తోనే ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీని నిలువరించాలని రాహుల్ భావిస్తున్నారు. యూపీలో రాహుల్ పాల్గొనే 12 ర్యాలీల్లో తనకు తోడుగా ప్రియాంకను కూడా ఆయా సభల్లో ముందు నిలిపేలా రాహుల్ ప్రణాళికలు రూపొందిస్తారని పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. లక్నో కేంద్రంగా యూపీ అంతటా ప్రియాంక ప్రచార పర్వంతో హోరెత్తించనున్నారు.

కుంభమేళా కేంద్రంగా..

హిందుత్వ కార్డుతో హిందీ రాష్ట్రాల్లో బీజేపీ దూసుకుపోతుంటే అదే అంశాన్ని రాహుల్ తనకు అనుకూలంగా మలుచుకునేందుకు పావులు కదుపు తున్నారు. కుంభమేళాలో పుణ్యస్నానం ఆచరించే ఘట్టాన్ని రాహుల్ ఇందుకు మెరుగైన అవకాశంగా భావిస్తున్నారు. ఫిబ్రవరిలో కుంభమేళాలో పాల్గొనే రాహుల్ ఈ కార్యక్రమాన్ని పార్టీకి అనుకూలంగా మలిచేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గతంలో రాహుల్ జంధ్యం ధరించే బ్రాహ్మణుడని కాంగ్రెస్ ప్రతినిధి సుర్జీవాలా వెల్లడించిన సంగతి తెలిసిందే.

విమానంలో 185 మంది ప్రయాణికులకు అస్వస్థత

ఒట్టవా: విమానాశ్రయం నుంచి విమానం గాల్లోకి లేచిన కొద్దిసేపటికే అందులో ప్రయాణికుస్తున్న 185 మంది ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. విమానాశ్రయ అధికారుల వివరాల ప్రకారం... కెనడా విమానాశ్రయం నుంచి ఫోర్ట్ లాడర్డేల్క్ ఎయిర్ 782 విమానం 185 మంది ప్రయాణికులతో బయలేరింది. గాల్లోకి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అందులో ప్రయాణిస్తున్న వారంతా ఒక్క సారిగా కళ్లు దురదలు, వాంతులు, వికారంతో అస్వస్థతకు గురయ్యారు.

వారిని సరిహద్దుల్లోనే మట్టుబెడతాం..

ముంబై : మహారాష్ట్ర ఏటీఎస్ అరెస్ట్ చేసిన 9 మంది ఐసిస్ ఉగ్రవాదులు ఉత్తర ప్రదేశ్‌లో ప్రవేశిస్తే వారిని మట్టుబెడతామని యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ స్పష్టం చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో ప్రస్తుతం జరుగుతున్న కుంభమేళాను భగ్నం చేసేందుకు వారు గంగా జలాలను విషపూరితం చేయాలని కుట్ర పన్నారనే అనుమానాల నేపథ్యం?లో యూపీ సీఎం యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. ఐసిస్ ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన మహారాష్ట్ర ఏటీఎస్ బృందాన్ని ఆయన అభినందిస్తూ వీరు యూపీలో ప్రవేశిస్తూ తక్షణమే అంతమొందిస్తామన్నారు. ముంబైలో శుక్రవారం జరిగిన 31వ యూపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యోగి మాట్లాడారు.కుంభమేళాలో విధ్వంసానికి కుట్ర పన్నిన ఐసిస్ ఉగ్రవాదులను అరెస్ట్ చేయడం ద్వారా మీరు చాకచక్యంగా వ్యవహరించారని ఈ కార్యక్రమానికి హాజరైన మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను ఉద్దేశించి యూపీ సీఎం అభినందించారు. ఐసిస్ ఉగ్రవాదులు యూపీలో ప్రవేశిస్తే వారిని తమ రాష్ట్ర సరిహద్దులోనే మట్టుబెడతామని స్పష్టం చేశారు. అలాంటి వారిని ఎలా ఎదుర్కోవాలో తమకు తెలుసని వ్యాఖ్యానించారు.

సిరియాలో 'సేఫ్ జోన్' : టర్కీ


అంకారా : సిరియాలో సేఫ్ జోన్ ఏర్పాటునకు కసరత్తు ప్రారంభించినట్టు టర్కీ వెల్లడించింది. సిరియా-టర్కీ దేశాల సరిహద్దులో సేఫ్ జోన్ ఏర్పాటు చేయనున్నట్టు టర్కీ విదేశాంగ మంత్రి మెవ్లత్ కవుసోగ్లూ తెలిపారు. సేఫ్ జోన్ ఏర్పాటుకు సహకరించాల్సిందిగా రష్యాను కోరామని చెప్పారు. సిరియాలో రాజకీయ అనిశ్చితిని తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. సిరియాలో అంతర్యుద్ధ నిర్మూలన కోసం ఆదేశాధ్యక్షుడు అస్సద్, రష్యా అధ్యక్షుడు పుతిన్ అవసమరైన ప్రత్యా మ్నాయ మార్గాలపై దృష్టిపెట్టారని అన్నారు. ఉగ్రసంస్థల నిర్మూలన కోసం నిర్వహిస్తున్న కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తామని అన్నారు. సిరియా-టర్కీ సరిహద్దులో 32కిలోమీటర్ల మేర సేఫ్‌జోన్ ఏర్పాటు విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో గతవారం చర్చించగా సానుకూలంగా స్పందించారని చెప్పారు.



శబరిమల: 51 కాదు 17 మంది మహిళలే!

తిరువనంతపురం: ప్రఖ్యాత శబరిమల ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ సుప్రీం కోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. ఈ క్రమంలో జనవరి 2వ తేదీన బిందు, కనక దుర్గ అనే ఇద్దరు 50 ఏళ్లలోపు మహిళలు ఆలయంలోకి ప్రవేశించారు. దీంతో కేరళలోని హిందూ నిరసనకారులు తీవ్ర ఆందోళనలు చేపట్టారు. ఆ తర్వాత ప్రభుత్వం శబరిమల ఆలయంలోకి దాదాపు 51 మంది మహిళలు ప్రవేశించారని తెలిపింది. కాగా ఆ సంఖ్య తప్పదని తాజాగా మరో నివేదిక విడుదల చేశారు. కేవలం 17 మంది మహిళలు మాత్రమే అయ్యప్పను దర్శించుకున్నారని నివేదిక వెల్లడించింది. ఇంతకు ముందు సమర్పించిన నివేదికలో నలుగురు పురుషులు ఉన్నట్లు గుర్తించారు. వారితో పాటు 30 మంది మహిళలు 50 ఏళ్ల వయసు పైబడిన వారిగా గుర్తించి ఆ పేర్లను నివేదిక నుంచి తొలగించినట్లు అధికారులు తెలిపారు. శబరిమలలో ఎన్ని ఆందోళనలు జరుగుతున్నప్పటికీ కొందరు మహిళలు ఆలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నారు. వారిని ఆందోళనకారులు పంబ వద్దే అడ్డుకొని వెనక్కి పంపిస్తున్నారు.

హర్యానా మాజీ సీఎం నివాసంలో సీబీఐ దాడులు



రోహ్తక్ : భూ కేటాయింపుల కుంభకోణానికి సంబంధించి హర్యానా మాజీ సీఎం భూపీందర్ సింగ్ హుడా నివాసంపై సీబీఐ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతంలోని దాదాపు 30కి పైగా ప్రదేశాల్లో సీబీఐ దాడులు చేపట్టింది. 2005లో హర్యానాలోని పంచ్‌కులలో ఏజేఎల్‌కు ప్లాట్‌ను రీ అలాట్ చేయడంపై గత ఏడాది డిసెంబర్‌లో హుడాపై సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. హుడా హర్యానా సీఎంగా పనిచేసిన సమయంలో పంచ్‌కులలో 14 పారిశ్రామిక ప్లాట్‌లను నామమాత్రపు ధరకు కట్టబెట్టారని ఆయనపై దర్యాప్తు ఏజెన్సీ ఆరోపిస్తోంది. ఇండస్ట్రియల్ ప్లాట్‌ల కేటాయింపునకు చివరి తేదీ 2012 జనవరి 6 కాగా, జనవరి 24న దరఖాస్తు చేసుకున్న 14 మందికి భూమిని కేటాయించారని ఎఫ్‌ఐఆర్‌లో సీబీఐ పేర్కొంది. ప్రత్యేక న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేసిన సీబీఐ పంచ్‌కులలో సీ-17 ప్లాట్‌ను రీ అలాట్ చేయడంతో ప్రభుత్వ ఖజానాకు రూ 67 లక్షల నష్టం వాటిల్లందని ఆరోపించింది.

ముగిసిన రెండో విడత పోలింగ్

తెలంగాణలో రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. 3,342 పంచా యతీల్లో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. అనంతరం ఎన్నికల అధికారులు ఫలితాలు వెల్లడించనున్నారు.

డ్వాక్రా సంఘాలు నా మానస పుత్రిక: చంద్రబాబు

విజయవాడ: డ్వాక్రా సంఘాలు తన మానస పుత్రిక అని, సమాజంలో మహి ళలకు గౌరవం పెరగాలనే ఈ సంఘాలు ఏర్పాటు చేశానని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తుళ్లూరు మండలం నేలపాడులో డ్వాక్రా మహిళలతో ఏర్పాటు చేసిన పసుపు-కుంకుమ సభలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. నాలుగున్నరేళ్లలో పసుపు-కుం కుమ కింద రూ. 21,116 కోట్లు ఇచ్చామని తెలిపారు. రాబోయే 2 నెలల్లో డ్వాక్రా మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10వేలు చొప్పున వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

అమెరికాతో తెగదెంపులు


72 గంటల్లో యూఎస్ దౌత్యవేత్తలు వెనెజులా నుంచి వెళ్లిపోవాలి : మదురో

కారకస్ : ప్రతిపక్ష నేత జువాన్ గైడోను వెనెజులా అధ్యక్షుడిగా అమెరికా గుర్తించడం పట్ల ఆ దేశ ప్రస్తుత అధ్యక్షుడు నికోలస్ మదురో ఘాటుగా స్పందించారు. అగ్రరాజ్యం అమెరికాతో దౌత్య పరమైన సంబంధాలన్నీ తెంచుకుంటున్నామని పేర్కొన్నారు. 72 గంటల్లోగా అమెరికా దౌత్యవేత్తలు, ప్రతినిధులంతా తమ దేశాన్ని విడిచి వెళ్లిపోవాలంటూ ఆయన హెచ్చరించారు. వెనెజులా అధ్యక్షుడిగా మదురో గతేడాది మేలో రెండోసారి బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే మదురో పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ పతనమైందని, శాంతి భద్రతలు క్షీణించాయన్న ఆరోపణలపై ఆయనను అధ్యక్షుడిగా గుర్తించడానికి అమెరికా నిరాకరించింది. అంతేకాకుండా ప్రతిపక్ష నేత జువాన్ గైడోను అసలైన అధ్యక్షుడిగా గుర్తిస్తున్నామంటూ పేర్కొంది.

ఈ మేరకు.. ' వెనెజులా ప్రజలు మదురో పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. జువాన్‌ను వెనెజులా అధ్యక్షుడిగా నేను ఈ రోజు అధికారికంగా గుర్తిస్తున్నాను' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్వీట్ చేశారు.

లైంగిక వేధింపుల కేసుల్లో...

స్కాట్లాండ్ మాజీ మంత్రి అరెస్ట్



ఎడిన్‌బర్గ్ : లైంగిక వేధింపుల కేసుల్లో స్కాట్లాండ్ మాజీ మంత్రి అలెక్స్ సాల్మండ్ (64) అరెస్టయ్యారు. ఆయనను కోర్టులో ప్రవేశపెట్టనున్నట్టు పోలీస్ అధికారులు తెలిపారు. రెండు లైంగిక వేధింపుల కేసుల్లో ఆయన ఆరోపణలు ఎదుర్కొం టున్నారు. 2013లో అధికారంలో ఉన్నప్పుడు తనపై ప్రతిపక్ష నేతలు తప్పుడు కేసులు బనాయించారని, తాను నిరపరాధినని సాల్మండ్ తెలిపారు. తన ప్రతిష్టను దిగజార్చాలనే కుట్రతోనే ప్రతిపక్ష నేత నికోలస్ స్టర్జియన్ ఇద్దరు మహిళలతో తప్పుడు కేసులు పెట్టించారని అన్నారు. ఈ కేసులను తాను న్యాయస్థానరలో ఎదుర్కొంటానని సాల్మండ్ చెప్పారు. కాగా,2007లో స్కాట్లాండ్ తొలి మంత్రిగా సాల్మండ్ పదవీ బాధ్యతలు చేపట్టారు. 2014లో స్కాట్లాండ్ స్వతంత్ర్య రాజ్య ఆవిర్భావం కోసం జరిగిన ప్రజాభిప్రాయసేకరణకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. గతేడాది స్కాటిష్ నేషనల్ పార్టీ నుంచి తప్పుకున్నారు. పార్టీ నుంచి బయ టకు వెళ్లిపోయిన వెంటనే ఆయనపై రెండు కేసులు నమోదు కావడం గమనార్హం.

రాబోయే ఎన్నికల్లో 90 శాతం పోలింగ్ నమోదు కావాలి: గవర్నర్



హైదరాబాద్: ప్రతి భారతీయ పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలని.. అప్పుడే వైఫల్యాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించొచ్చని తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతీలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓటర్ల హెల్ప్‌లైన్ నంబర్ 1950ను ప్రారంభించారు.

నా ఓటు గోడ పత్రిక, బ్రోచర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో 90 శాతం పోలింగ్ నమోదు కావాలని ఆకాంక్షించారు. విదేశాల నుంచి కూడా భారత్‌లో ఎన్నికల విధానంపై అధ్యయనం చేస్తున్నారని చెప్పారు.

తెరాస, వైకాపా మద్దతిచ్చినా కష్టమే!

విజయవాడ:దేశంలో ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఎన్డీయే, యూపీయే కూటములకు చెరో 44 శాతం చొప్పున ఓట్లు లభించే అవకాశం ఉందని 'ఇండియా టుడే - కార్వీ' నిర్వహించిన తాజా సర్వేలో వెల్లడయింది. విపక్షాల మహా కూటమిలో మెహబూబా ముఫ్తీ, మమతా బెనర్జీ, మాయావతి, అఖిలేశ్ యాదవ్‌లు చేరితే మాత్రం కేంద్రంలో మోదీ సర్కారును కూలదోసే అవకాశాలుంటాయని దీనిలో తేలింది. తెరాస, వైకాపా, బిజద, అన్నాడీఎంకేలు మద్దతు ఇచ్చినా ఎన్డీయేకి కష్టమే నని సర్వే పేర్కొంది. దేశ ప్రజల మనోభిప్రాయం (మూడ్ ఆఫ్ ది నేషన్) తెలుసుకునేందుకు ఈ సర్వేను నిర్వహించారు. ప్రాంతీయ పార్టీలకు చెందిన కె.చంద్రశేఖర్‌రావు, పళనిస్వామి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, నవీన్ పట్నాయక్‌లు ఎన్డీయేతో కలిసినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన ఆధిక్యం మాత్రం ఆ కూటమికి లభించదని దీనిలో తేలింది.

పోదాం పద గౌరమ్మ జాతరకు...

26న గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవం

భారీ స్టేజి ప్రోగ్రాంలు, విద్యుద్దీపాలంకరణ

అనకాపల్లి, న్యూస్‌లీడర్ : 134సంవత్సరాలు సుదీర్ఘ చరిత్ర కలిగి, అనకాపల్లి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న గవరపాలెం శ్రీ గౌరీ పరమే శ్వరుల ఉత్సవానికి విశేష ఏర్పాట్లు జరుగుతున్నాయి. వంద సంవత్స రాలకు పైబడి ఇక్కడి గౌరీ పరమేశ్వరులకు ఏటా ఘనమైన ఉత్సవాలు జరుగుతున్నాయి. ప్రారంభంలో ఒక చిన్న ఆలయంలో గౌరీపరమేశ్వరులను ఆరాధించడంతో ఆరంభమైన ఈ ఆనవాయితీ ప్రతి ఏడాది ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ప్రగతిని సాధిస్తూ నేడు ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే పేరెన్నికగన్న ఉత్సవాల్లో ఒకటిగా ఖ్యాతి గడించింది. కొణతాల వంశీయులు నేతృత్వం వహించే ఈ ఉత్సవానికి కులమతవర్గ విబేధాలు లేకుండా ప్రజలందరూ సమాన రీతిన సహాయ సహకారాలు అందిస్తారు. ఉత్సవంలో భాగంగానే కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన ఈ ఏడాది సారె ఊరేగింపు కార్యక్రమం జరగనుంది. శనివారం తెల్లవారుజాము నుంచి ఆలయానికి భక్తుల తాకిడి మొదలవుతుంది. ప్రజా ప్రతినిధులందరూ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. ఉత్సవంలో భాగంగానే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా జానపద కళా ప్రదర్శనలు కూడా ఉంటాయి. గత కొద్ది సంవత్సరాల వరకు ప్రముఖ వర్తకులు స్వర్గీయులు కొణతాల మనోహరనాయుడు ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరిగేది. ఆయన పరమపదించిన తదుపరి అతని కుమారుడు కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు సారథ్య బాధ్యతలు స్వీకరించి వర్తక ప్రముఖులు, పట్టణ ప్రముఖుల సహాయ సహకారాలతో ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవానికి అనకాపల్లి, విశాఖ గ్రామీణ జిల్లాతో పాటుగా శ్రీకాకుళం, విజయనగరం, ఉభయ గోదావరి జిల్లాల నుంచి కూడా ప్రజలు తరలివస్తారు. ఆహూతులను రంజింపజేసేందుకు గాను ఉత్సవ కమిటీ పెద్ద సంఖ్యలో స్టేజి ప్రోగ్రాంలను ఏర్పాటు చేసింది. శ్రీగౌరీపరమేశ్వరుల ఉత్సవాన్ని పురస్కరించుకొని సుమారుగా 54 స్టేజ్ ప్రోగ్రామ్‌లతో పాటుగా నేలవేషాలు,బండి వేషాలు,తప్పిటగుళ్లు, సాముగరిడీలు, భారీ బాణ సంచా ఉంటుంది. ఉత్సవానికి విచ్చేసే భక్తులకు కమిటీ ప్రతినిధి పీవీ రమణ ఆర్థిక సహాయంతో 500కేజీలు విజిటబుల్ బిర్యానిని ఉచితంగా పంపిణీ చేయబడునని తెలిపారు. ఉత్సవానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావునాయుడు, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల బాబూరావు, కొణతాల మురళీకృష్ణ, పీవీ రమణ, పీలా శ్రీనివాసరావు, దాడి కృష్ణ, మద్దాల శంకర్రావు, సూరిశెట్టి నరసింగరావు (పైసా), పెంటకోట గణేష్‌కుమార్ , కేఎం నాయుడు, దొడ్డి బోగేష్, కర్రి రుద్రి, జగదీష్, కొణతాల ప్రసాద్, కొణతాల మహలక్ష్మినాయుడు తదితరులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

భారీ బందోబస్తు ఏర్పాట్లు: డీఎస్పీ ఎస్‌వీవీ ప్రసాద్

గవరపాలెం గౌరీపరమేశ్వరుల ఉత్సవాన్ని పురస్కరించు కొని భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ ఎస్‌వీవీ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో ఎలాంటి అశ్లీల నృత్యాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. జాతరను కుటుంబ సభ్యులంతా కలిసి హాయిగా చూసి ఆనందించేలా సాంస్కృతిక కార్యక్రమాలుండాలన్నారు. 26వ తేదీ గణతంత్ర దినోత్సవం కావడంతో జాతరలో మద్యం అమ్మకాలు చేయరాదని దుకాణదారులకు







సూచించామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే దుకాణాలు సీజ్‌చేస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ పోలీసులతో కలిసి ప్రత్యేక పహారా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. డ్రోన్ కెమేరా, బాడీ వర్న్ కెమేరాలతో సిబ్బంది పహారా నిర్వహిస్తారని పేర్కొన్నారు. గవరపాలెం కొబ్బరితోట వద్ద పోలీసు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముగ్గురు డీఎస్పీలు, ఎనిమిది మంది సీఐలు, 50 మంది ఎస్‌ఐలు, నలుగువందల మంది ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులతో బందోబస్తు





నిర్వహిస్తామన్నారు. వీరులో సగం మంది మఫ్టీలో ఉంటారని డీఎస్పీ ప్రసాద్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐలు తాతారావు, కిరణ్‌కుమార్, ఎస్‌ఐలు ఎం.శ్రీనివాసరావు, అపర్ణ, లక్ష్మణరావు, స్వామినాయుడు, క్రైమ్ ఏఎస్‌ఐ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

కోన్‌క్లేవ్ లోగో విడుదల

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పైకప్పు సౌర విద్యుత్ ప్లాంట్‌ను శుక్రవారం ఉదయం పోర్టు కళవాణి ఆడిటోరియంలో షిప్పింగ్ కార్యదర్శి గోపాలకృష్ణ, పోర్టు చైర్మన్ ఎం.టి.కృష్ణబాబు ప్రారంభించారు. భువనేశ్వర్‌లోని వచ్చే నెల 14,15 తేదీల్లో జరిగే మారిటైమ్ కోన్‌క్లేవ్ 2019 లోగోను విడుదల చేశారు.





"ఎంవివి" ఉచిత వైద్య శిబిరం

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అప్పుగర్ జుంక్షన్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ పేర్ల విజయ్ చందర్, 7 వ వార్డ్ ప్రెసిడెంట్ వాసుపల్లి ఎల్లజి, రమాదేవి, పోలి రెడ్డి, చలం , వి. సత్తియ్య, అప్పలరాజు, బుజ్జి, ఆపన్న, మహేష్, కామేష్ రెడ్డి, ప్రతాప్, పరదేసి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ చంద్రునికి 'నాగా'భినందన



అనకాపల్లి : రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న ప్రజా సంక్షేమకర నిర్ణయాలపై సమాజంలో అన్ని వర్గాల ప్రజా నీకం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని పేద వృద్ధులకు ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా మొత్తం రూ.1000 నుండి 2000కి పెంచిన ఘనచంద్రబాబుకే దక్కుతుందని విశాఖ జిల్లా రూరల్ టీడీపీ ప్రధాన కార్యదర్శిబుద్ధా నాగజగదీష్ అన్నారు. గురువారం ఆయన ఆ మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబుని అమరావతిలో కలిసి అభినందిం చారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు.

మంచి సామాజిక దృక్పథం ముందు చూపు ఉన్న ముఖ్యమంత్రి పేదల స్థితిగతులు తెలిసిన వారు కనకనే ఫించన్ రెట్టింపు చేసారని నాగ జగదీష్ అన్నారు. ఇలాగే చేనేత కార్మికులకు వైద్య- ఆరోగ్య బీమ పథకాన్ని ప్రభుత్వం మళ్లీ తీసుకొస్తోందని రూ.10 కోట్ల నిధులతో దీనిని చేపడుతున్నారని తెలిపారు. . బుడగ జంగాల సామాజిక హోదా మార్పుపై శర్మ కమిటీ నివేదికపై మంత్రి మండలి చర్చించిందని రాబోయే సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోటుందని ఆయన చెప్పారు.. ఉద్యోగులకు బకాయి ఉన్న రెండు విడతల డీఏలో ఒక విడతను ఈ నెల నుంచే ఇవ్వాలనే నిర్ణయం పై ఉద్యోగ వర్గాలు పర్షం వ్యక్తం చేస్తున్నారని నాగజగదీష్ అన్నారు. ఉద్యోగుల డీఏ బకా యిల మొత్తం రూ.513 కోట్లను ఉద్యోగులకు వాయి దాల రూపంలో చెల్లిస్తారని తెలిపారు. వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు రివైజ్డ్ పే స్కేలు-2015 ప్రకారం మినిమం టైమ్ స్కేల్ ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమలు చేయనున్నామని ఆయన తెలిపారు. ఆటోలు, ట్రాక్టర్లకు కేటగిరీలను బట్టి త్రైమాసిక, జీవిత కాల పన్ను మినహాయించారని దీని వల్ల లక్షల మంది ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్లు 1.82 లక్షల మంది ట్రాక్టర్ యజ మానులకు లబ్ధి చేకూరనుందని నాగజగదీష్ తెలిపారు. ఇలా సమాజంలో అన్ని వర్గాల వారి సంక్షేమం అభివృద్ధి గురించి అహర్నిశలు కష్టప దుతున్న నవసమాజ స్వర్ణాంధ్ర సారథి చంద్రబాబు ఆధ్వర్యంలో వచ్చే ఎన్ని కలలో టీడీపీ ఘనవిజయం సాధిస్తుందని నాగ జగదీష్ అన్నారు.

ఐస్ట క్రీడలు ప్రారంభం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఎయూ గౌండ్స్ వేదికగా 14వ ఐస్ట చిల్డ్రన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభ వేడుకల్లో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి వెంకటరామిరెడ్డి, ఐస్ట వైస్ ప్రెసిడెంట్ దవేది పాల్గొన్నారు. ఈ టోర్మమెంట్‌లో సుమారు 160 మంది క్రీడాకారులు



పాల్గొంటున్నారని, ఉత్తరాంధ్రా జిల్లాలనుంచి 10 నుంచి 14 సంవత్సరాల బాల బాలికలు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నడింపిల్లి కృష్ణం రాజు, ఎఐఎస్‌టిఎ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డిఎస్ఎన్ రాజు, ఛీఫ్ ఎంపైర్ కెబాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికి పన్నుల విదానంపై అవగాహన అవసరం

కస్టమ్స్ అండ్ జిఎస్టీ కమీషనర్ హరేరామ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల విదానంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగివుండాలని కస్టమ్స్ అండ్ జిఎస్టీ కమీషనర్ హరేరామ్ తెలిపారు.శుక్రవారం దసపల్లా హెూటల్లో విశాఖ పట్నం చాంబర్‌ఆఫ్‌కామర్స్ ఆధ్వర్యంలో జిఎస్టీపై అవగాహన కోసం సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ వ్యాపారరంగాల్లో వున్న, పారిశ్రామికంగా వృద్ధి చెందుతున్న, పరిశ్రమలు నడుపుతున్న చాలామంది వ్యక్తులకు టాక్సుల విదానంపై అవగాహన లేదన్నారు.సీజీఎస్టీ,ఎస్‌జీఎస్టీ,ఐజీఎస్టీ తదితర పన్నుల విదానాలపైపూర్తి అవగాహన కోసం సమావేశం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. నిర్ణీతసమయంలో ప్రభుత్వ విదానాలకు లోబడి ప్రతిఒక్కరూ విదిగా పన్నులు చెల్లించాలని సూచించారు. రాష్ట్రంలో



వ్యాపారం చేసేవారికి, దేశస్థాయిలో వ్యాపారం చేసేవారికి, విదేశాలకు ఎగుమతి దిగుమతులు చేసేవారికి వారి వారి లావాదేవీల స్థాయిని బట్టి కేంద్రం టాక్సుల విదానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. అపరాద రుసుములు చెల్లించడం, బ్లాకిలిస్ట్‌లోకి ఫర్మ్ వెళ్ళిపోయే పరిస్థితులు రాకుండా విదిగా పన్నులు చెల్లించి ప్రభుత్వానికి తోడ్పాటు అందివ్వాలని సూచించారు. డిల్లీకి యెందిన ఆడిటర్ భిమల్ జైన్ జీఎస్టీ పన్నుల విదానంపై చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈకర్యాక్రమంలో అధికసంఖ్యలో వ్యాపార, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

ఇగ్నోలో జాతీయ ఓటరు దినోత్సవం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : భారత ప్రభుత్వ కేంద్ర ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినం సందర్భంగా శుక్రవారం ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని



ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్.రాజారావు ఇగ్నో ఉద్యోగులు, అధికార్లు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ 'దేశంలోని పౌరులందరూ ఓటుకున్న విలువను గ్రహించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే ఆయుధంగా ఓటును గుర్తించాలని, తాము వేసే ఒక్కో ఓటు తమ జీవితాల్ని ఎంతగా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవాలని' అన్నారు. 'ఓటు హక్కు కలిగిన ప్రతీ పౌరుడు ఓటు వేయడాన్ని కేవలం ఒక సరదా వ్యవహారంగా కాకుండా, దాన్ని ఒక సామాజిక భాధ్యతగా భావించాలని, ఎటువంటి కుల, మత, వర్గ, ప్రాంత, భాషా ప్రలోభాలకి లోనుకాకుండా ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, దేశ భవిష్యత్తును, ప్రజల జీవితాలని ప్రభవితంచేసే ఎన్నికలను శాంతియుత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరిపించడంలో ఆందరి సహకారాన్ని ప్రభుత్వాలకి అందించాలని' ఆయన కోరారు. ఈ సందర్భంగా ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో అధికారులు, ఉద్యోగులు, విద్యార్థుల చేత "ఓటరు ప్రతిజ్ఞ"ను చేయించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. జి. ధర్మారావు, సహాయ రిజిస్ట్రారు శ్రీ. ఏ.ఎల్.పి. రావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

12వవార్డులో 'నిన్ను నమ్మం బాబు'



ఎన్ఏడీ : స్థానిక 12వవార్డు ఎన్‌జిజీఓస్ కాలనీలో నిన్ను నమ్మంబాబు కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమం వార్డు అధ్యక్షుడు చిన్నూరు రామకృష్ణ, ముత్యం సూర్యారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజక వర్గ సమన్వయకర్త కెకెరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రతిపాదించిన నవరత్నాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో బాబ్‌జాన్, నవాబ్, అమ్మాజీ, ఉప్పాడ రాము, కనకరాజు, గౌష్య రాంబాబు, కళ్యాణి, హారిక, సురేష్, రాయుడు, శ్రీను, పి.మధులత నాయుడు, కట్టుమూరి సతీష్, సిహెచ్‌ఈశ్వరరావు, కెపి రత్నాకర్, సాడి పద్మారెడ్డి, రామలక్ష్మి, కె చిన్నా, నంబాళ్ల ఈశ్వరరావు, బి గోవింద్, యస్ఎ స్వామి, జి.కృపా, వి.శివ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాగావళి అభివృద్ధికి పునాదిరాయి

శ్రీకాకుళం: జిల్లాలోని నాగావళి నదీతీరంలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శుక్రవారం గౌరవ పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు పునాది రాయి వేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యురాలు గుండ లక్ష్మిదేవి, జిల్లా కలెక్టర్ కె ధనుంజయ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909